## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:335 | మంగళవారం జూలై 08 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00



## ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

»వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం

»వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 2లో..



## పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

»మరో 8మంది ఆచూకీ లేక బంధువుల ఆందోళన

»అవశేషాలను జల్లెడపట్టి డిఎన్ఎ టెస్టుకు పంపిని అధికారులు

»నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన



పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. 2లో..

## క్రీడాపోటీల నిర్వహణకు అవకాశమివ్వండి..

## కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి



2లో..

# ఎక్కడికి వెళ్లిన మనుషులను చంపడమేనా

## పల్నాడుపర్యటనలో ముగ్గురుని పొట్టన పెట్టుకున్న జగన్

## నెల్లూరుపర్యటనలో మండిపడ్డ మంత్రి లోకేశ్



మార్పు రాలేదని, ఇప్పటికీ హెలికాప్టర్లలోనే తిరుగుతున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం నెల్లూరు పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళ్తున్నారని.. పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారని మండిపడ్డారు. 'జనసమీకరణ మనం చేయలేక కాదు.. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు. కార్యకర్త కారు కిందపడితే కనీసం దిగి చూడలేదు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. బాధిత కుటుంబం తల్లిని తీసుకువచ్చి కనీసం కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారా? సొంత కార్యకర్త చనిపోతే నిల్చొని రెండు భుజాలు తట్టి వెళ్లిపోయారు' అంటూ ఫైర్ అయ్యారు. వైసీపీ తీరును ప్రజల్లోకి సూచించారు. బ్లేడ్ బ్యాచ్‌ను, గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని.. రప్పా, రప్పాకు భయపడతామా అని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లు కట్టారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరి-కై-నా తిరిగే హక్కు ఉందన్నారు. కానీ తిరగమంటే మనుషులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారన్నారని మంత్రి లోకేష్ ఫైర్ అయ్యారు.

## ఈ నెల 14న దిల్లీ వెళ్లనున్న సీఎం చంద్రబాబు



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 14 (సోమవారం) సాయంత్రం దిల్లీకి పయనం కానున్నారు. కేంద్ర హోం శాఖ, ఆర్థికశాఖ, జలశక్తి శాఖల మంత్రులను ప్రత్యేకంగా కలవనున్నారు. ఇతర శాఖల మంత్రులతోనూ భేటీ అయ్యే అవకాశం ఉంది.

## శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ

- వ్యవసాయాభివృద్ధికి ఆదుకోవాలని వినతి
- గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దెబ్బతిన్నామని వెల్లడి
- జగన్ పరామర్శల పేర శాంతిభద్రతలకు విఘాతం





మిగతాది 12లో

# సంపాదకీయం

## ఎవరి సొమ్ము.. ఎవరి సోకు? ఇన్‌ఫ్రా షాకు!

ఎప్పుడు ఏ మీడియా చూసినా భారీ పథకాల ప్రారంభం, శంకుస్థాపన, అధ్యయనం, చర్చలు, ప్రతినిధి బృందాల సందర్శనల హైప్ లేకుండా ఒక్క రోజుండదు. వివిధ రాష్ట్రాలలో ఏదో ఒకచోట ఏ రోజైనా ఇదే హడావుడి. సువిశాల దేశం గనక ఇలా జరగడం సహజమే. అయితే ఇందులో ఏవి, ఏ తేదీన, ఎలా ప్రారంభమైనాయి? ఎన్ని రకాలుగా ముగిశాయి? ఎన్ని సమస్యలు ఎదుర్కొన్నాయి? ఎవరికి ఏ మేరకు ఉపయోగ పడుతున్నాయి? వంటి ఫాలో అప్ (కొనసాగింపు కథ)కు మాత్రం ఎలాంటి హంగామా వుండదు. హైప్‌లో గత, ప్రస్తుత ప్రభుత్వాల నేతలు పోటీ పడుతుంటారు. పోటాపోటీ పిపిటి లు (పవర్‌పాయింట్ ప్రెజంటేషన్లు) సమర్పిస్తారు. పిపిపి అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్. నిర్మాణాలకు, ఒప్పందాలకు సంబంధించింది. వీటిపై కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రపంచ బ్యాంకు వరకూ విస్తారమైన ప్రతిపాదనలు ఇంకా చెప్పాలంటే ఆఫర్లు అందుబాటులో వున్నాయి. ఎ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మౌలిక చట్రంతో నిమిత్తం లేకుండా తను ఇప్పించే దానధర్మాలకు నాలుగో పి జోడించి మరీ తనదైన పి 4 హడావుడి సాగిస్తున్నారు. ఆ దానమూ దాంతో ముడిపడిన ధర్మమూ మరో కథ. స్కూళ్లలో బల్లలూ బెంచీలు, ఆస్పత్రులలో పడకలూ ఆఖరుకు టాయిలెట్లకు కూడా సొమ్ములు లేవనే పాలకులు వేల లక్షల కోట్ల విలువైన ఈ పథకాలను అవలీలగా ప్రకటించేయడం, ప్రచారార్భాటం చేయడం ఎలా జరుగుతుంది? బిల్లులు చెల్లించలేదని, బకాయిలు పేరుకుపోయాయనీ మోయలేని భారం మీద పడిందని సణుక్కుంటూ కథనాలు ఇస్తూనే భారీ ఇన్వెస్టర్లు, కంపెనీలు వీటి కోసం ఎందుకు పోటీ పడుతుంటాయి? మరొకరికి వస్తే లేక ప్రభుత్వాలు మారితే వ్యతిరేక లీకులు ఎందుకు ఇస్తుంటారు? ఇన్ని వేల కోట్ల భారం నిజంగా తట్టుకుంటారా?

### ఎన్నెన్ని ఉపద్రవాలు? అపశ్రుతులు?

ఈ ప్రశ్నలు అడగ్గానే కొందరికి కోపమొస్తుంది. అభివృద్ధిని చూడలేని వారంటూ ఆగ్రహంతో రెచ్చిపోతారు. కాలం చెల్లిన సిద్ధాంతాలంటారు. తమ ఇమేజిని చూసి విశ్వ కుబేరులు వరుస కట్టి వచ్చేస్తున్నారని విపరీత ప్రచారాలతో ఉక్కిరిబిక్కిరైపోతారు. కానీ తేడాలు వస్తే మాత్రం ప్రత్యర్థులు కారణమంటారు. ఇటీవలి కాలంలో మచ్చుకు కొన్ని ఉదాహరణలు కేంద్రం బాధ్యతగా నిర్మించవలసిన పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాం దెబ్బతిన్నాయి. మేడిగడ్డ డ్యాం పిల్లర్లు కుంగిపోయాయి. శ్రీశైలం ఎడమ కాలువ సొరంగ నిర్మాణంలో ప్రమాదం జరిగి పలువురు ప్రాణాలు కోల్పోగా సహాయ చర్యలు కూడా ఆలస్యమైనాయి. ఢిల్లీ, జబల్పూర్, గౌహతి, పోర్టు బ్లెయిర్ (అండమాన్) ఎయిర్‌పోర్టులు రకరకాలుగా దెబ్బతిని ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. 2022 జులై 22న ప్రధాని మోడీ ప్రారంభించిన బుందేల్‌ఖండ్ హైవే కొద్ది రోజుల్లోనే దెబ్బతిన్నది. 2022 అక్టోబరులో ఆయన ప్రారంభించిన పూర్వాంచల్ సోనాపూర్ హైవే లో 18 అడుగుల లోతు గుంట పడింది. రూ.920 కోట్లతో నిర్మించిన ప్రగతి మైదాన్ స్పోర్ట్స్ మైదానం సొరంగం కూలిపోయింది. బీహార్‌లో గత ఏడాది జులై నాటికి 13 బ్రిడ్జిలు కూలిపోయాయి. గుజరాత్‌లోనూ అయిదు బ్రిడ్జిలు కూలాయి. గుజరాత్‌లోనే రాజ్‌కోట్ టిఆర్‌పి ప్లే జోన్‌లో ఘోరమైన అగ్ని ప్రమాదం భారీ ప్రాణ నష్టానికి కారణమవగా లైసెన్సు కూడా లేకుండా అలాంటివి 18 నడుస్తున్నాయని తేలింది. ఇక హైటెక్ రైల్వేల గురించి, సదుపాయాల గురించి ఎంతగానో చెప్పుకుంటున్నా 2019-24 మధ్యలో ఏడాదికి సగటున 44 రైల్వే ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోవడానికి దారితీశాయి. టూరిజం, వాట్సప్ గవర్నెన్స్, జిపిఎస్ ట్యాగింగ్ వంటి ఎన్నో గొప్పల మధ్య వరుసగా కుంభమేళా నుంచి బెంగళూరు క్రికెట్ కప్ వేడుకలు, తిరుపతి సందర్శనలు ఇలా అనేక చోట్ల తొక్కిసలాటలను కూడా నివారించలేక క్రౌడ్ మేనేజిమెంటు వ్యవస్థలు ఘోరంగా విఫలమైనాయి. ఇందులో ఏవీ కావాలని అల్లిన కథలో లేక రాజకీయ వ్యతిరేకతతో చెబుతున్నవో కాదు. కళ్ల ముందు ఇటీవల చూసినవే. ఎల్‌జి పాలిమర్స్ అనకాపల్లి ఫార్మా నుంచి మొన్న హైదరాబాద్ సిగాచీ కెమికల్స్ వరకూ వందల ప్రాణాలు బలైన ప్రమాదాలను ఇక్కడ చెప్పడం లేదు. మనం తరచూ వింటుంటాము. బ్రిటిష్ వారు వేసిన బ్రిడ్జిలు, నిజాం కట్టిన ఆనకట్టలూ కాకతీయుల నాటి చెరువులూ రెడ్డి రాజుల నాటి కట్టడాలూ అలాగే వుంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్భాటంగా కట్టిన నవీన నిర్మాణాలెందుకు ఇలా అవుతున్నాయని! తమ నిర్మాణ నిర్వహణా దక్షతను గురించి గొప్పలు చెప్పుకునే పాలకవర్గ నేతలెవరూ ఈ ఘోరాల పరంపరకు బాధ్యత తీసుకోలేదు. చివరాఖరికి అయోధ్య రామమందిరం లీకులకు గురైతే భారీ ఖర్చుతో వేసిన రోడ్డు గుంటలు పడిపోయింది.

### గనులూ, వనరులూ సమస్తం..సర్వత్రా..

ఈ జాబితా ఇలా పొడగించుకుంటూ పోవడం కంటే వీటి లోగుట్టు తెలుసుకోవడం ముఖ్యం. ఇన్‌ఫ్రా రంగం అనే మాట అనేక రకాలుగా వాడుతున్నారు గానీ మౌలిక సదుపాయాల రంగం అన్నది ఇస్తున్న అర్థం. అయితే నిర్మాణాల నుంచి గనులు, భూములు, అడవులు, కొండల వంటి ప్రకృతి వనరుల వరకూ ఆ రంగంలోకి చేరతాయి. అవి ప్రభుత్వాల అధీనంలో వుంటాయి. లేకపోయినా సేకరణలు, సమీకరణలు, చట్టబద్ధమైన హక్కులు సర్కార్లకే వుంటాయి. ఇన్‌ఫ్రా వసతుల కల్పన అంటూ వాటిని కట్టబెట్టడం. ఒకవేళ అందుబాటులో లేకపోతే అధికారంతో హస్తగతం చేసుకుని అప్పగించడం నిరంతరాయంగా సాగిపోతున్నది. పాలకులను బట్టి ఆ ఒప్పందాలు చేతులు మారొచ్చు గానీ వరవడి మారదు. హైదరాబాద్ చుట్టుపక్కల రియాల్టీలో ఒక సంస్థ ప్రధాన పాత్ర వహించింది. తెలుగు రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్టులు ప్రధానంగా ఒక సంస్థ చేస్తుంటుంది. ఇలాంటి వారు ఇక్కడ ప్రాంతీయ పార్టీలనూ అక్కడ మోడీ సర్కారును ప్రసన్నం చేసుకుంటూనే వుంటారు. దేశ వ్యాపితంగా హైవేలు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చుట్టూనే తిరుగుతుంటాయనేది జాతీయ రహస్యం. ఇక గనులు వనులూ అదాని, అంబానీ, వేదాంత వంటి వారి నిర్వహణలోకి వెళతాయి. కాంగ్రెస్ కాలంలో అంబానీ ప్రధాన పాత్ర వహిస్తే బిజెపి హయాంలో అదాని దూకుడు పెరిగి వుండవచ్చు గానీ వీరైనా వారైనా కార్పొరేట్ చట్రంలో వున్నవారే. మోడీ సర్కారుకు మొదటి రెండుసార్లు పూర్తి మెజార్టీ, ఇప్పుడు కూడా ఆధిపత్యం వున్నందువల్ల మరింత జోరుగా సాగడం సాధ్యమవుతున్నది. అంతర్జాతీయంగా మోడీ ట్రంప్‌తో వుండటం, ఆయన స్వయంగా ఇండియాలో కూడా ట్రంప్ టవర్స్ కట్టిన ప్రపంచ రియల్టర్ కావడం గమనించదగింది. బిల్ క్లింటన్ భార్య, బుష్ కుమారులు కూడా చమురు సామ్రాజ్యాలకు, ఆయుధ వ్యాపార వలయాలకు సన్నిహితులే. ప్రత్యక్ష పరోక్ష పద్ధతులలో ధన ప్రవాహాలు ఎటు నుంచి ఎటు సంచరిస్తున్నాయో ఒక పట్టాన బోధ పడకపోవచ్చు. వీటిపై చాలా అధ్యయనాలు, పరిశోధనా పత్రాలే వున్నాయి. అందులో ఆర్థిక, రాజకీయ కోణాలను చూద్దాం. ఎందుకంటే రాజకీయ మూలాలు ఎప్పుడూ ఆర్థికంలోనే వుంటాయి గనక.

### ఉత్పత్తి నుంచి ఉత్తుత్తికా?

ఆర్థిక సంక్షోభాల కారణంగా ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడంతో ఉత్పత్తి రంగం వెనకపట్టు పట్టింది. గిరాకీ లేదు గనక ఉత్పత్తి దాంతో పాటు ఉపాధి కూడా కరువై పోతున్న స్థితి. దీనంతటి వెనక వున్న ప్రపంచీకరణ తెచ్చిన భయానకమైన ఆర్థిక వ్యత్యాసాల ఫలితంగా నయా సంపన్న కుబేర వర్గాల గిరాకీ వున్న వస్తువులే చేయాలి.

# ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని



చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

మొదటిపేజీ తరువాయి
కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ- ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు, పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు- ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది.పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు. దీంతో తమ వారి కోసం కార్మికుల కుటుంబసభ్యుల రోదనలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి 8 రోజులవుతున్నా.. రాహుల్, రవి, వెంకటేశ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ఐలా సెంటర్ వద్ద తమ వారి కోసం కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. చివరి చూపైనా దక్కుతుందేమోనని ఆశతో వారు రోజు ఇక్కడికి వస్తున్నారు. గల్లంతైన ఎనిమిది మంది విషయంలో డీఎన్‌ఏ రిపోర్టులు కీలకంగా మారనున్నాయి. 70కి పైగా నమూనాలను డీఎన్‌ఏ రిపోర్టుల కోసం అధికారులు పంపారు. మరోవైపు మంగళవారం పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

## క్రీడాపోటీల నిర్వహణకు అవకాశమివ్వండి.. కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి
ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. "ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలి"అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

మంగళవారం కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోనే ఉండనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.

# వాళ్ల వద్ద అన్ని అస్త్రాలు అయిపోయాయి: ఆది శ్రీనివాస్



హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ

మొదటిపేజీ తరువాయి
గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కేంద్ర పథకాలను సైతం గాలికి వదిలేసిందన్నారు. సోమవారం ఢిల్లీలో పర్యటించిన ఆయన.. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ- అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కేంద్రం నుంచి సహకారం కావాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. కానీ, గత వైకాపా ప్రభుత్వం
మాత్రం వ్యవసాయరంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ దానిని గాడిన పెట్టాలంటే కేంద్రం సహకరించాలని కోరినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు- ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్ వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు- ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు సన్నాహకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

# కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి




హైదరాబాద్: తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. పదేళ్లలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?"అని అన్నారు.

అంతకుముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు.

# ఆషాడ బోనాలు... అమ్మోరుల మొక్కలు...

- పల్లెల్లో పండుగ సందడి
- కులాల వారిగా బోనాల ఉత్సవం

**జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 7 : (కోహెడ ప్రసాదరావు)**

ఆషాడ మాసం రాగానే పల్లెల్లో అమ్మోరు బోనాల పండుగలతో సందడిగా మారింది. ప్రతి సంవత్సరం ఆషాడమాసం ఆరంభం కాగానే పల్లెల్లో కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల సమర్పణ ఉత్సవాలను ఘనంగా జరుపకుంటారు. ఆషాడ మాసం ఆరంభంలో వర్షాకాలం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమవుతుంటారు. సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో పల్లెలు విరసిల్లాలని కాంక్షి స్తూ ఈ బోనాలను నిర్వహిస్తారు. అలాగే ఈ సీజన్లో వచ్చే వ్యాధుల వల్ల పిల్లలు,పెద్దలు అనారోగ్యం పాలు కాకుండా వ్యాధుల నుంచి రక్షణ కల్పించాలని ఆరోగ్యం సిద్ధింప చేయాలని గ్రామదేవతలను వేడుకోవడం సంప్రదాయ పరంపరలో భాగంగా వస్తుంది. గ్రామదేవతలకు బోనాలు సమర్పించి, ముక్కులు చెల్లిస్తే వ్యాధులను, మహమ్మారులను గ్రామ దరిదాపుల్లోకి రావని గ్రామస్తుల ప్రగాఢ



విశ్వాసం. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో ని దాదాపు అన్ని గ్రామాల్లో ఆషాడమాసంలో బోనాల సందడి జోరంతకుంది. కులాల వారీగా ఆ సంఘాల పెద్దల పిలుపుతో అమ్మవారి బోనాల సమర్పణ వైభవంగా నిర్వహిస్తారు. డప్పు చప్పుడులతో మహిళలు అలంకృత బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పోచమ్మ ఆలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజాదికాలు భావించి మొక్కులు చెల్లించుకుంటారు. బోనంలోని పులగం అన్నం నివేదనగా అమ్మవారికి సమర్పిస్తారు. అమ్మవారికి ఒడిబియాలు పోయడం, ముత్తయిదలు



వాయినాలు ఇచ్చి, పుచ్చుకోవడం వైభవంగా జరుగుతుంది. పిల్లాపాపలతో పెద్దలు ఇంటికి చేరిన చుట్టాలతో సందడిగా ఆనందోత్సాహాల మధ్య కుటుంబాలు గడుపుతాయి. ముఖ్యంగా ఆదివారం రోజుల్లో ఈ బోనాలు నిర్వహిస్తూ ఒక్కో ఆదివారం ఒక్కో కుల సంఘాల ఆధ్వర్యంలో కుల బాంధవులు వైభవోపేతంగా ఈ బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. మండలంలో ని వివిధ గ్రామాల్లో ఇప్పటికే వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల జాతర ఉత్సవాలు ఊపందుకున్నాయి. గత శని వారం మండల కేంద్రంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వైభవోపేతంగా బోనాల జాతర జరిగింది. ఈ మాసంలో మరో రెండు ఆదివారాలు రానున్న నేపథ్యంలో పలువురు తమ కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహించేందుకు సమాయుత్తమవుతున్నారు.

# పంచకుండాత్మక చండి కుబేర పాశుపత యాగం

- తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ
- ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో
- ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

**జనసముద్రం న్యూస్ జులై 8 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ ఈరోజు హన్మకొండ జిల్లా పబ్లిక్ గార్డెన్లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా సమావేశం జరిగిందని ఇట్టి సమావేశంలో దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంచకుండాత్మక చండి, కుబేర



పాశుపత యాగం విశ్వావసు నామ సంవత్సరం ఆషాడమాసం తేది 14,07, 2025సోమవారం నుండి,16,07,2025 బుధవారం వరకు మూడు రోజులు తుల్జాభవన్, ధర్మశాల, కాచిగూడ హైదరాబాద్ లో నిర్వహించడం గురించి మాట్లాడుకోవడం జరిగింది, అలాగే హన్మకొండ జిల్లా దూప దీప నైవేద్య అర్చకులు అందరూ పంచకుండాత్మక చండి, కుబేర పాశుపత యాగం కార్యక్రమంలో పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ లోక కళ్యాణార్థం ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని సకాలంలో వర్షాలు కురవాలని రాష్ట్రం లోని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యం అష్టైశ్వర్యాలతో ఉండాలని సదుద్దేశంతో దూపదీప నైవేద్యం అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, జిల్లా అధ్యక్షులు గణేష్ సిద్ధాంతి పిలుపుమేరకు హన్మకొండ జిల్లా అర్చకులందరూ ఇట్టి సమావేశంలో హాజరయ్యారు అందరు కూడా సానుకూలంగా స్పందించి దూప దీప నైవేద్య అర్చక సంఘం తరపున చేపట్టిన పంచకుండాత్మక చండి, కుబేర పాశుపత యాగం దిగ్విజయంగా జరపడానికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని హన్మకొండ జిల్లా దూప దీప నైవేద్య సంఘం నుండి అధ్యక్షులు కార్యదర్శులు అర్చకులు అందరూ ముక్తకంఠంతో తెలియజేశారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు, సిద్ధాంతి గణేష్, కార్యదర్శి ఆరుట్ల మాధవాచార్యులు, కోశాధికారి మల్లయ్య, సహాయ కార్యదర్శి సదానిరంజన్ సిద్ధాంతి ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.

# MRPS, 31వసంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం

**జన సముద్రం న్యూస్ కొత్తగూడ (జూలై 8 2025)**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహబూబాద్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపెల్లి యాకయ్య మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరించి మాట్లాడుతూ తాడిత, పీడిత, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి , వికలాంగుల, ఆత్మబంధువు వృద్ధుల, పెద్దకొడుకు వితంతువుల,తోబుట్టువు మాదిగ జాతి ఆరాధ్య దైవం, మాదిగ జాతికి పద్మశ్రీ పురస్కారం అందించిన ఎస్సి, రిజర్వేషన్ల సమాన పంపిణీ పితామహుడు అభినవఅంబెద్కర్ పద్మశ్రీ మందకృష్ణమాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ మండల బడుగు బలహీన వర్గాల నాయకులు భారత దేశ చరిత్రలో 31 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాటం తెలుగు నేల మీద ఈదుములోడిలో పుట్టింది. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించింది 31 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్, ఉద్యమం అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుంది డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం



చారిత్రకమైనది. మాదిగ మరియు ఉపకులాల్లో ఆత్మస్థైర్యం. ఆత్మగౌరవానికి నాంది పలికింది. మాదిగ, మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి. అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం.... ఎక్కడైతే మాదిగల అవమానించబడ్డారో, ఎక్కడైతే నిందించబడ్డారో ఎక్కడైతే ఆత్మగౌరం కోల్పోయారో కోల్పోయిన చోటనే తిరిగి మంద కృష్ణ మాదిగ ఆత్మగౌరవాన్ని, హక్కుల్ని, మాదిగ జాతికి తలెత్తుకునే విధంగా భారతదేశంలో ఉద్యమాలు నడిపిన మంద కృష్ణ మాదిగ మానవత దృక్పథంతో, మానవత, వాదిగా నడిపిన ఎమ్మార్పీఎస్, ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , గుర్తించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం మంద కృష్ణ మాదిగ పొందడం మాదిగ జాతికి దక్కిన గొప్ప అరుదైనగౌరవం పద్మశ్రీ పురస్కారం ఎస్సీ వర్గీకరణ సాధించాం వెయ్యి యేండ్ల బంగారు భవిష్యత్తు మాదిగ జాతికి అందించిన మందకృష్ణమాదిగ అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఇడంపాక శ్రీశైలం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు బూర్క వెంకటయ్య, భారతీయ జనతా పార్టీ మండల నాయకులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, బి ఆర్ఎస్ మాజీ సర్పంచ్ అజ్మీర రమేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కేదాసు ప్రసాద్, ట్రావెల్ జర్నలిస్ట్ వర్కింగ్ కార్యవర్గ సభ్యుడు తాటి సుదర్శన్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు జిల్లా నాయకుడు మైసు సమ్మయ్య, మండల అధ్యక్షుడు ముయ్యబోయిన నరేష్, గోనెల బాబు, గడ్డం రాజు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ, పాస్టర్ డేవిడ్ పాల్ మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి బాల్య శంకర్ మాదిగ, మాజీ ఎంఎస్ఎఫ్ నాయకుడు కొట్టే శీను మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకుడు తీగల ప్రిన్స్ మాదిగ, మండల కోశాధికారి గూడెల్లి రవి మెట్టుపల్లి ఈశ్వరయ్య, మచ్చ సూరయ్య, మాదిగ, మహేష్ మాదిగ, ఎర్ర రామచందర్, బొక్క ప్రశాంత్, ఎంఎంఎస్ మిడతపల్లి నాగలక్ష్మి, తీగల సృజన, జల్లి సుభద్ర, కొమ్ము సౌజన్య, మిడతపెల్లి ప్రసన్న, పూసల స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

- సకాలంలో యూరియా అందక రైతుల ఇబ్బందులు
- ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు..




**జనసముద్రం న్యూస్ జులై 8 ఎల్కతుర్తి మండల**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి యూరియా కేటాయింపులో కోత విధించడంపై ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తీవ్రంగా విమర్శించారు తెలంగాణ రైతాంగానికి ఏప్రిల్ మే జూన్ మూడు మాసాలకు గాను ఆరు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్ర ప్రభుత్వం కేటాయించాల్సి ఉండగా కేవలం 3లక్షల 75 వేల మెట్రిక్ టన్నులను మాత్రమే సరాఫరా చేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారు ఇంకా రెండు లక్షల 25వేల మెట్రిక్ టన్నులను కోత విధించడం వలన రైతులకు సరిపడా యూరియా అందుబాటులో లేక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు అన్నారు ఇప్పటికే అప్పులు తెచ్చి పంటలు వేసిన రైతాంగం సరైన సమయంలో ఎరువులు వేయకపోతే పంట నష్టం వాటిల్లుతుందని దిక్కుతోచని స్థితిలో ఉన్నారు రానున్న మూడు నెలల్లో సైతం రైతులకు ఎరువుల కొరత సమస్య ఏర్పడితే ప్రభుత్వం సకాలంలో యూరియా సరఫరా చేయకపోవడంలో విఫలమైతే రైతులకు పెట్టిన పెట్టుబడి సైతం నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా సరఫరా చేయడంలో మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు చొరవ చూపాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా అయ్యేలా చూడాలి మన దేశానికి వెన్నెముక అయినా రైతన్నలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడి రైతుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8**



మహబూబాబాద్ పట్టణ పరిధిలో ధర్మసమాజ పార్టీ మరియు బీసీ,ఎస్సీ,ఎస్టీ, జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు నేడు జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేస్తూ మనవి పత్రం ఇవ్వాలని ఆదేశించడం జరిగినది మహబూబాబాద్ కలెక్టర్ ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిస్కారం కోసం నిర్వహించే గ్రీవెన్ సెల్ రద్దు అయిన కారణంగా ఇట్టి విషయాన్ని మీ ద్వారా కలెక్టర్ కి తెలియజేయునది ఏమనగా జిల్లాలోని అన్ని మండల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రోడ్డు రవాణా సౌకర్యం లేక బస్సులు రాక పాఠశాలలకు పోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున విద్యార్థులు గ్రామాల నుండి వారు చదువుకుంటున్న పాఠశాలకు ఉచిత ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలి. ఉదయం పాఠశాల సమయానికి తీసుకుపోయి తిరిగి సాయంత్రం పాఠశాల నుండి వారి గ్రామాలలో దించే విధంగా (ప్రైవేటు స్కూల్ బస్సు మాదిరి ) అన్ని గ్రామా మండల పాఠశాలలో పై విధంగా బస్సును ఏర్పాటు చేయాలని ధర్మసమాజ్ పార్టీ మరియు బిసి, ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కమిటీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.08) జనసముద్రం న్యూస్**






బీబీనగర్ పట్టణ కేంద్రంలో సంజీవయ్య కాలనీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పట్టణ శాఖ అధ్యక్షులు గోసుకొండ మహేష్ ఆధ్వర్యంలో పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి 31 సంవత్సరాలు ఏర్పడిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు పొట్ట అంజయ్య,గోస్కొండ సంజీవరావు,ఒగ్గు బాలయ్య,దేవరకొండ శ్రీనివాస్,పొట్ట నరసింహ,పొట్ట వెంకటేశ్వర్లు,పొట్ట నవీన్ కుమార్,పొట్ట పక్కీర,పొట్ట బాలరాజ్ ,పొట్ట మహేష్,పొట్ట భాస్కర్,ఒగ్గు నాగరాజు,పొట్ట ఎల్లస్వామి,పొట్ట రాజు,పొట్ట యాదమ్మ,పొట్ట వెంకటేష్,మీసాల మధుసూదన్,పొట్ట బాల స్వామి,మంచాల లింగస్వామి,తిక్క నరేష్,పొట్ట బాలస్వామి,పొట్ట మనోహర్,పాశం గణేష్,పొట్ట అనిల్,పొట్ట సంజీవ కుమార్,పొట్ట భరత్ కుమార్,పొట్ట నాని,పొట్ట ప్రేమ్ కుమార్,పొట్ట నరేష్,పొట్ట భాను ప్రకాష్,పొట్ట శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్ ,వాటర్ బాటిల్స్ అందజేత

- హోంగార్డ్ అనిల్ తన తల్లి జ్ఞాపకార్థం పంపిణీ

**జనసముద్రం న్యూస్ జులై 8 హుజురాబాద్**



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సేవ చేయడం ద్వారా విద్యాభ్యాసంలో ఉత్తేజాన్ని పెంచి, వారికి అవసరమైన వనరులు అందించడం ఎంతో సహాయపడుతుందని శాలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద అన్నారు. సోమవారం, హుజూరాబాద్ మండలంలోని శాలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం హోంగార్డు అనిల్ తన తల్లి స్మారకార్థం ఆహార ప్లేట్లు, వాటర్ బాటిల్స్ అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవాభావం పెంపొందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు మానవత్వంతో ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్లేట్లు, వాటర్ బాటిల్స్ అందజేసిన అనిల్‌ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆడబిడ్డల పక్షాన పోరాటం

- పేదల హక్కుల కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధం!
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన పాడి కౌశిక్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జులై 8
హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కమలాపూర్ మండలానికి చెందిన దాదాపు 100 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఆడబిడ్డల భద్రత కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్.. కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. మొదట్లో రూ.50,000 నుంచి ప్రారంభించి, రూ.1,00,116 వరకు పెంచిన నేత%ొ% ఆడబిడ్డలకు మేనమామలా నిలిచారు." "ఈరోజు



చెక్కులు ఇవ్వాల్సిన బాధ్యత, మండలానికి వెళ్లి అందించాలని ఉంది. కానీ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా అడ్డుకోవడం వల్ల హైకోర్టుకే వెళ్లాల్సి వచ్చింది. హైకోర్టు మొట్టికాయలు వేసిన తర్వాతే ప్రభుత్వం చెక్కులు ఇవ్వడం ప్రారంభించింది." "ప్రజలకు మేలు జరిగే పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతుంది. నన్ను జైలుకు పంపినా, ప్రజల ప్రశ్నల్ని ఉంచుతూనే ఉంటా. పేదల కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధం." "కేసీఆర్ కిట్ నిలిపివేయడం వల్ల ప్రభుత్వాసుపత్రుల్లో డెలివరీలు తగ్గాయి. పేరును మార్చినా సరే, ఆ పథకాన్ని కొనసాగించాలి. పథకం రాజకీయం కాకూడదు. వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమైన ఆరోగ్యశ్రీ పథకాన్ని కేసీఆర్ మార్చకుండా కొనసాగించారని గుర్తుంచుకోవాలి." "ఇప్పుడు రైతులకు ఇచ్చే రూ.12,000 కాకుండా, హామీ ప్రకారం రూ.15,000 ఇవ్వాలి. ఒక్క రైతుకు సగటున రూ.లక్ష బాకీ పడింది. యూరియా అందుబాటులో ఉంచాలి. కాళేశ్వరం నీటిని త్వరగా విడుదల చేయాలి. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మన నీళ్లను ఆంధ్రాకు తరలిస్తే ఊరుకోము." "మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.2500 ఇవ్వాలి. హుజురాబాద్ నియోజకవర్గంలోని లక్షా 26 వేల మహిళలకు న్యాయం చేసిన తర్వాతే ఓట్లు అడగాలి. లేకపోతే మహిళలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి." "తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ ఒక పార్టీ కాదు%ొ% ప్రజల మనస్సుల్లో నాటుకుపోయిన జాగీరు. ఈ భూమిలో పేదల కోసం పోరాడే నేస్తం %-% మన బీఆర్ఎస్." అని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, మాజీ జెడ్పిటిసి నవీన్, ఇంద్రసేనా రెడ్డి కేడిసిసి డైరెక్టర్ కృష్ణప్రసాద్, రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఘనంగా బోనాల జాతర

జనసముద్రం న్యూస్ జులై 8
హుజురాబాద్

బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్ప ప్రతీక అని మరియు మతసామరస్యానికి నాంది పలికేటువంటి విశిష్టమైన పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక బండ అంకుష్వాడలో గల అల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి బోనాల ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో అందంగా అలంకరించినటువంటి అమ్మవారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసినటువంటి జ్యోతిని వెలిగించి పూజ కార్యక్రమాన్ని ఆచరించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడమాసంలో జరుపుకునేటువంటి ఈ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు



దేదీప్యమానంగా వేడుకగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల మధ్య చాలా ఘనంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ పండుగ తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చే పండుగ అని ఈ పండుగ ద్వారా కుటుంబాలలో సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు వెల్లి విరిస్తాయని అభిప్రాయపడ్డారు. మన రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో నెల రోజుల పాటు వేడుకగా జరిగే ఈ సంబరాలు ఆకాశమే హద్దుగా అన్నట్టుగా జరుపుకుంటారని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం ఈ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా ఆ అమ్మవారి యొక్క ఆశీస్సులు విద్యాసంస్థల మీదనే కాకుండా విద్యార్థుల మీద వారి పరివారాల మీద ఎల్లప్పుడూ పుష్కలంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుండడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు అమ్మవారి నృత్యాలు పోతురాజు వేషాలు చాలా ఆకర్షణంగా నిలిచాయి. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గ్రామదేవతల వైభవం నృత్య ప్రదర్శన ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు వివిధ ఆకర్షణీయమైన సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి ప్రాంగణానికి వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 7
(జన సముద్రం న్యూస్ )

ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర పరంపర్య వైద్య మహాసంగ ప్రథమ పరుచుకొస్తవంలో జాతీయ నిరంతర సాంప్రదాయ విజ్ఞాన సదస్సు యాదగిరిగుట్ట పట్టణంలో పద్మశాలి సత్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు పురాతన భారతీయ వైద్య విధానాలను మూలికలు విత్తనాలు మొక్కలను పరిశీలించారు ఆ తర్వాత కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బీర్లు ఐలయ్య మాట్లాడుతూ ఆధునిక జీవనశైలితో అనేక రోగాలు వస్తున్నాయని పురాతన పురాతన భారతీయ వైద్య విధానంలో అన్ని అనారోగ్యాలకు పరిష్కారం



ఉందన్నారు మనకు పకృతిలో దొరికే మూలికలు మొక్కలు ఎన్నో రోగాలను ఔషధాలను పనిచేస్తాయి అన్నారు ఇంగ్లీష్ మందుల కంటే పకృతి వైద్యం బాగుంటుందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ఫారం పర్య వైద్య మహా సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు తెలంగాణ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పతులు రఘుపతి అలాగే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కేరళ కర్ణాటక తమిళనాడు చత్తీస్గడ్ జార?ండ్ వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఫారంపర్య వైద్యులు వైద్య పండితులు ఈ సదస్సులో పాల్గొన్నారు పకృతి వైద్యం ప్రతి రోగాన్ని నయం చేస్తుంది అని వైద్యులు వైద్య కొండ సోమయ్య ట్రెడిషనల్ హెల్త్ బోనగిరి వైద్య పండితుగా సన్మానించడం చాలా సంతోషకరంగా ఉందని భావిస్తూ యాదాద్రి భువనగిరి ప్రజలకు పకృతి వైద్యం పకృతి వైద్య వలన కలిగే లాభాలు పకృతి వైద్య వలన రోగాన్ని ఏ విధంగా తగ్గించుకోవాలి ఏ విధంగా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పరంపర వైద్యం సంఘ అధ్యక్షులు శ్రీ దొంతియాద్రి మహర్షి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి శ్రీ రామం చి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు జివోను వెంటనే విరమించు కోవాలి..!!

- జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..
- కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జి ఓ,ప్రతులు దగ్ధం,బైక్ ర్యాలీ..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8

మహబూబాబాద్ టౌన్:తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలనికార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలోబైక్ ర్యాలీ జి ఓ ప్రతులు దగ్ధం చేశారు.సోమవారం స్థానిక గ్రామపంచాయతీకార్యాలయం నుండి పురవీధుల గుండా సాగి అంబేద్కర్ సెంటర్ వద్ద ఈ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, నాయకులు వరి పల్లి వెంకన్న ఇసంపల్లి సైదులు పెరుమాండ్ల బాబు గౌడ బొల్లం ఎల్లయ్య రామకోటి వీరస్వామి




మల్లయ్య ఇరుగు అనిల్ నాగన్న స్టాలిన్ లెనిన్ ఆదర్శ్ రాజేష్ వీరన్నలు పాల్గొని మాట్లాడుతూ,జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల శ్రమను కారు చౌకగా మరింత దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగంటలను పెంచిందని విమర్శించారు. కార్మిక వర్గం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడు తున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడవడం కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర పాలకుల ఆలోచన ధోరణి తేటతెల్లమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దు చేయాలని లేకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మేలో జిల్లాలోని కార్మికవర్గం పెద్దఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జులై 9 స్థానిక స్థానిక విశ్రాంతిభవనం నుండి తహసిల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# ఆషాడ మాసం లోఉప్పలమ్మ దేవతకు బోనం తొట్టెల సమర్పించడం...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా





ఆషాడం మాసం సందర్భంగా భువనగిరి పట్టణంలో మీనా నగర్ లోని ఉప్పలమ్మ దేవతకు బోనం మరియు తొట్టెల సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ సుర్వి లావణ్య శ్రీనివాస్ గౌడ్ మాజీ వైస్ చైర్మన్ మాయా దశరథ కాంగ్రెస్ పార్టీ నాయకులు హేరే కార్ శ్రీను వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు వాడి పంటలతో సుఖశాంతులతో ఆయు ఆరోగ్యాలతో ఉప్పలమ్మ తల్లి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్ బిజెపి నాయకులు చందా మహేందర్ మాజీ కౌన్సిలర్ రత్నపురం బలరాం కైరం కొండ వెంకటేష్ బీస్కుంట్ల సత్యనారాయణ దేవరకొండ నరసింహ చారి పాదరాజు సునీల్ కర్పే సురేష్ గౌటి మల్లికార్జున్ శివ పరమేష్ మధు కిరణ్ కోటేష్ ఎండి కరీం నరేష్ వల్లపు నరసింహ యాదవ్ కాలనీ వాసులు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వనమోత్సవంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా



భువనగిరి మండలం జిల్లా సమాఖ్య కార్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీ . హనుమంత రావు గారిచే మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి గారు,అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ జిల్లా విజిలెన్స్ అధికారి యం.ఉపేందర్ రెడ్డి , శ్రీనివాస్ యం.పి.డి.ఓ ,యం.పి.ఓ, ఏ.పి.ఓ , జిల్లా సమాఖ్య కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు, జిల్లా వన మహోత్సవం ప్రణాళిక ప్రకారం లక్ష్యం పూర్తి చేయాలని, జిల్లా వ్యాప్తంగా విస్తారంగా మొక్కలు నాటడం ద్వారా వృక్షసంపద పెంచాలని,మానవ మనుగడకు మొక్కలు ప్రాణాధారం అని జిల్లా కలెక్టర్ గారు సందేశాన్ని ఇచ్చారు.

# ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ..



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

వాసవి క్లబ్ భువనగిరి, వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (హై స్కూల్ )విభాగమందు, వాసవి క్లబ్ భువనగిరి, యాదాద్రి భువనగిరి, అధ్యక్షులు, బిజ్జాల మహేశ్, జీడిగం లక్ష్మయ్య, గారల అధ్యక్షతన జరిగిన సమావేశం లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 10000 ( పదివేలు )ల లాంగ్ నోట్ బుక్ లు, %ఎ601ూా% డిస్టిక్ గవర్నర్ వి ఎన్ కే సి జి ఎఫ్ నూకల మురళీకృష్ణ సహకారం తోలి పంపిణి చేశారు, ఇట్టి కార్యక్రమం లో, వాసవి క్లబ్ అంతర్ జాతీయ అధ్యక్షులు విన్ డైమండ్ కే సి జి ఎఫ్ ఇరుకుల రామకృష్ణ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఐఏ ఎస్ ముఖ్య అతిధులు గా, యాదాద్రి భువనగిరి జిల్లా విద్యా శాఖ అధికారి %ఖ%. సత్యనారాయణ డిస్ట్రబ్ హాన ర్ గా విచ్చేశారు,పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా క్లబ్ చేస్తున్న సేవల గురించి విపులంగా వివరించారు,జిల్లా కలెక్టర్ మాట్లాడుతు, ప్రవేట్ పాఠశాలల నుండి ఈ సంవత్సరం సుమారు 2000మంది ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయ్యారు, ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో 99% ఉత్తిర్ణత సాధించారని, వాసవి క్లబ్స్ చేస్తున్న సేవలను అయన కొనియాడారు, ఇట్టి కార్యక్రమంలో, ఇరు క్లబ్ ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు,జోన్ చైర్మన్ లు, రిజియన్ చైర్మన్, ఇరు క్లబ్ ల మాజి అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

# ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 26వ వార్డు మంద కొమురమ్మ నగర్ కాలనీ మరియు లూయిబ్రేయిల్ వికలాంగుల కాలనీ లలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ రెండు కాలనీల జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ పి జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పిరయ్య మాదిగ పాల్గొని జెండా ఎగరవేశారు, అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి మాదిగ హక్కుల కోసం కొట్లాడుతూనే మాదిగల అంతిమంగా రాజ్యాధికారం వైపు పయనిస్తూనే మానవ హక్కుల కోసం మాట్లాడిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ది,ఆ మందకృష్ణ మాది కి మాత్రమే దక్కుతుంది, మందకృష్ణ మాదిగ అనేక పోరాటాలు చేసి ఈ దేశమే కృష్ణమాదిగ ని గుర్తించింది, కృష్ణమాదిగ త్యాగం, కుటుంబ సభ్యుల త్యాగం మరువలేనిదని కొనియాడారు, అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా మందకృష్ణ మాది 150 సంవత్సరాలు నిండు ఆరోగ్యం తోటి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము, ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి బోడ సుమిత్ర, ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి, ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకురాలు రామరాజు పద్మ,భూకైక, ఎం ఎస్ పి మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు గుండెల సరిత, గుంటుక రేణుక, కోళ్ల చంద్రకళ, ఎంఎంఎస్ మహిళా నాయకురాలు తప్పెట్ల యాకమ్మ, సుంకరి రమణ, గుండెపాక ఉమా, వంగూరి సరిత, కౌసల్య ,విజయ, ఎస్డి హనీఫా తదితరులు పాల్గొన్నారు

# హెూలీ ఫైర్ మినిస్ట్రీస్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో

- పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ :

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8



మహబూబబాద్ జిల్లాలో సంవత్సరం" హెూలీ ఫైర్ మినిస్ట్రీస్ " వారు 34 మంది పేద విద్యార్థులకు ఉచితముగా నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపురం గ్రామంలో ఉన్న 34 మంది పేద విద్యార్థులకు హెూలీ ఫైర్ మినిస్ట్రీస్ మహబూబాబాద్ వారి ఆర్థిక సాయంతో నోట్ బుక్స్ ఉచితముగా పంపిణీ చేశారు ఈ యొక్క మినిస్ట్రీ ఫౌండర్%ఁ% చైర్మన్ జి.వి.ఇశ్రాయేలు మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించి బీద స్థితిలో ఉన్న వారికి ఎంతో కొంత సహకారం అందించాలి అన్న ప్రభు మాటను బట్టి, ప్రభు ప్రేమను బట్టి మా వంతుగా కొంత సహకారం పేద విద్యార్థులకు ఈరోజు నోట్ బుక్స్ రూపంలో అందించాము అని తెలియజేశారు ఈ కార్యక్రమము హెచ్ ఎఫ్ ఎం చర్చ్ జనరల్ సెక్రెటరీ గుండెపాక కరుణాకర్, ట్రెజరర్ కందిపాటి రాంబాబు అధ్యక్షతనలో జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ వైస్ చైర్మన్ జి సునీత, జాయింట్ సెక్రెటరీ గుండెపాక ప్రభాకర్ బోర్డ్ సభ్యులు పోలేపాక అమరేందర్, వాసం వీరస్వామి,ఈసాల వెంకన్న, పోలెపాక యాకయ్య,గ్రామ నాయకులు కొట్టె ఉపేందర్,

## ఉపాధి హామీ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి...

- ఉపాధి పథకం ద్వారా పండ్ల తోటలు పెంచే రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి జన సముద్రం న్యూస్ జూలై 8**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని లిరాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి మండలం, గొర్లందివీడు పంచాయతీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముస్లిం రైతు పొలంలో మామిడి మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగి, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన రైతులకు వాటి సంరక్షణ కొరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకం చేపట్టి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. జూలై 8వ తేదీన అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టాలని డ్వామా పిడి ఆదేశించడం జరిగిందని ఆరోజు మంత్రివర్యులు అందుబాటులో ఉండకపోవడం వలన నేడు రాయచోటి మండలంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఉపాధి హామీ పథకం ఏపీఓ రమేష్ తెలిపారు.

## అన్నమయ్య జిల్లా వాయలపాడు లో దొంగ నోట్ల ముఠా గుట్టు రట్టు..

- 500 రూపాయల ముద్రణ కలిగి ఉన్న 735 నకిలీ కరెన్సీ నోట్లు స్వాధీనం.
- 10 మంది నిందితులను అరెస్టు చేసిన వాయల్పాడు పోలీసులు.
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.
- శివారుపల్లి నవీన్ కుమార్ లక్కీ వైన్ షాప్ మేనేజర్ వాయల్పాడు ప్రియదు మేరకు కేసు.



**జనసముద్రం న్యూస్, మదనపల్లి (వాయల్పాడు ) జులై 8:-**
నకిలీ కరెన్సీ చెలామణి చేస్తున్న ఒక పెద్ద ముఠా గుట్టు రట్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు, ఈరోజు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి 10మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎస్పీ గారు తెలిపిన వివరాల మేరకు.వాయల్పాడు లోని లక్కీ బ్రాందీ షాపు మేనేజర్ నవీన్ కుమార్ దగ్గరకు 26.06.2025 వ తేదీన 500 రూపాయల నోట్ తో మద్యం కొనేందుకు కాలేషా అనే వ్యక్తి వచ్చాడు. ఇంతకు ముందు కూడా రెండుసార్లు దొంగ నోట్లు ఇచ్చావు మళ్లీ ఇప్పుడు దొంగ నోటు తెచ్చావు అనగానే కాలేషా అనే వ్యక్తి పారిపోయాడు.. లక్కీ వైన్ షాప్ మేనేజర్ అయిన నవీన్ కుమార్ వెంటనే వాయల్పాడు పోలీస్ స్టేషన్ లో సిఐ జె.ప్రసాద్ బాబుకు ఫిర్యాదు చేశాడు. ఈ నకిలీ కరెన్సీ నోట్ల ముఠా చీకటి పడగానే 500 రూపాయల నకిలీ కరెన్సీ ని మార్చే పనిలో ఉందన్న విషయం పసిగట్టిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నకిలీ కరెన్సీ చలామణిపై నిఘా పెట్టిన పోలీసులు పక్కా సమాచారం ఆధారంగా ఈ ముఠా మదనపల్లి బెంగళూరు ప్రధాన రహదారిలో వాయల్పాడు క్రాస్ వద్ద గల నయారా పెట్రోల్ బంక్ దగ్గరలో ఉన్నారని వాయల్పాడు సిఐ, వారి సిబ్బంది వెళ్లగా. పారిపోవుటకు ప్రయత్నం చేయగా వారిని చుట్టుముట్టి పట్టుకుని పెద్దమనుషుల సమక్షంలో విచారించగా షేక్ కాలేషా వలీ ద్వారా తీగ లాగితే డొంక కదిలినట్లు కర్ణాటకకు చెందిన రాథోడ్, కుమార్, బాబు (పరారీ లో ఉన్నాడు) దొంగ నోట్ల చలామణి గురించి ఒప్పుకున్నారు. వీరి ముగ్గురిపై ఇదివరకే కర్ణాటక లో పాత కేసులు ఉన్నాయి. పై ముగ్గురు మదనపల్లి లో దొంగ నోట్లను ముద్రించి చలామణి చేసేలా పతకం రచించారు. వారి వద్ద నుంచి 500 రూపాయల ముద్రణతో ఉన్న 735 నకిలీనోట్లు, వాటిని ముద్రించడానికి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా నకిలీ నోట్లను ఎలా తయారు చేస్తోంది, వాటిని ఎలా పంపిణీ చేస్తోంది అనే వివరాలను ఎస్పీ మీడియాకు వివరించారు. ఈ దర్యాప్తులో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలిపారు. నిందితులను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది. నిందితులు షేక్ కాలేషా వల్లి ఏ కలేసా, వి.యం.ముస్తాక్ అహమద్ ఏ ముత్తు, యస్ఎండి. హఫీజ్ ఏ హఫీజ్, భీమసింగ్ పండిట్ రాథోడ్ ఏ భీమసింగ్ రాథోడ్, టి.కుమారస్వామి ఏ కుమార్, షేక్ షఫీక్ అహ్మద్ ఏ షఫీ,నందిమంగళం యెజాజ్ పాషా ఏ యెజాజ్, వి.యం.ఫురా?న్, షేక్ ఆసిఫ్, షేక్ సుహెల్. నిందితుల వద్ద నుంచి 735 నకిలీ 500 రూపాయల నోట్లు, ఒక్క ప్రింటర్, పేపర్లు 03 పెట్టెలు, ఒక్క ల్యాప్‌టాప్, 12 సెల్ ఫోన్స్, ఆర్బిఐ అక్షరాలతో ముద్రించ బడిన ఆకుపచ్చ రిబ్బన్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు, ప్రజలకు ఒక సందేశాన్ని ఇచ్చారు. "నకిలీ కరెన్సీ చెలామణిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడైనా అనుమానాస్పద లావాదేవీలు జరిగినా, నకిలీ నోట్లు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. తెలియకుండా నకిలీ నోట్లను వాడటం కూడా నేరమే. కాబట్టి, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి" అని ఆయన కోరారు. పోలీసులు అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతారని, ప్రజల సహకారంతో నేరాలను అరికట్టగలమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాయచోటి డిఎస్పీ, యం.ఆర్. కృష్ణమోహన్ , వాయల్పాడు సిఐ. జె. ప్రసాద్ బాబు, యస్ఐ లను అభినందించారు. సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు నగదు రివార్డులు ఇచ్చి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు, రాయచోటి డిఎస్పి యం.ఆర్. కృష్ణమోహన్, వాయల్పాడు సిఐ . జె.ప్రసాద్ బాబు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

- పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశం..



**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 08:**
"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్., తెలిపారు. ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు నుండి పి.వెంకటరమణ, బి.కొత్తకోట నుండి పి. మల్లేశ్వరమ్మ, కలకడ నుండి వై. వెంగటయ్య, ఏకిల వంకపల్లి రాయచోటి నుండి నూర్జహాన్, నడవలేని పరిస్థితిలో జిల్లా ఎస్పీ కార్యాలయానికి తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వారి వద్దకే వెళ్లి తమ సమస్యల గురించి వివరాలు తెలుసుకున్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని, ఎస్పీ వారి పరిధిలోని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## 9వ వార్డు కోడెల శివప్రసాద్ కాలనీలో జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం




**జనసముద్రంన్యూస్, జూలై 8**
తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 9వ వార్డు, కోడెల శివప్రసాదరావు కాలనీలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి టిడిపి" కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గ ప్రజలకు అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిని కాలనీ ప్రజలకు వివరించి, వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, యూనిట్ ఇంచార్జ్ కె.శివశంకర్ నాయక్,బూత్ ఇంచార్జ్ డేవిడ్ రాజ్,క్యాసెట్లు శ్రీను, రాజారత్నం, వి.మంగమ్మ , అనురాధ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు సుపరిపాలన

- అప్పకొండయ్యగారిపల్లి లో యనమల మదన్మోహన్ ప్రజల సమస్యలపై ఆరాలి




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 8**
లక్కిరెడ్డిపల్లి మండలం అప్ప కొండయ్య గారి పల్లి గ్రామంలో సోమవారం రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌బిరెడ్డి ఆదేశానుసారం ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్‌బిరెడ్డి సూచనల మేరకు లక్కిరెడ్డిపల్లిమండలం క్లస్టర్ ఇంచార్జ్, టిడిపి యువ నాయకులు యనమల మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం, గ్రామ నాయకులు శ్రీనివాసులు,బాబు సమక్షంలో, బూత్ ఇన్చార్జిలు ,మరియు కార్యకర్తలు , కలిసి సుపరిపాలనలోబితొలిబిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన మరియు చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.. వారి అభిప్రాయాలను మరియు సమస్యలను తెలుసుకొని అధికారులకు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు ఆరిఫ్ , బిజెపి అధ్యక్షుడు వెంకట్రామరాజు, కావలి ఆంజనేయులు, బాబు, భాస్కర్ రెడ్డి, ముక్తియార్, మసూద్, నాగరాజు, హేమంత్, రవి, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

## బోర్ వెల్ శేఖర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళు లర్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

- శేఖర్ రెడ్డి మృతితో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి



**రాయచోటి జనసముద్రం న్యూస్ , జులై 8:**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం కలకడ మండలం, వడ్డేపల్లి గ్రామానికి చెందిన బోర్ వెల్ శేఖర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. దీంతో మంత్రివర్యులు శేఖర్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. టిడిపి నాయకుడు శేఖర్ రెడ్డి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారని ఆయన రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో మంత్రివర్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై శేఖర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు.

## మాజీ ఎంపీటీసీ శివ ఆహ్వానం మేరకు తేనీటి విందులో పాల్గొన్న మంత్రి

- టిడిపి నాయకులు, కార్యకర్తలతో సాధారణ సహపంక్తి భోజనం చేసిన మంత్రి



**సంబేపల్లి, జనసముద్రం న్యూస్ జూలై 8:**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం సంబేపల్లి మండలం, మోటకట్ల గ్రామంలో మాజీ ఎంపీటీసీ శివ ఆహ్వానం మేరకు తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... సంబేపల్లి మండలంలో రెవెన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డికి సూచించారు. సంబేపల్లి మండలంలో పలువురు బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రివర్యులకు అర్జీలు సమర్పించారు. అర్జీలను స్వీకరించిన మంత్రివర్యులు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అప్పటికప్పుడే సమస్యలు పరిశీలించడం జరిగింది. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఒక సాధారణ వ్యక్తులా మంత్రివర్యులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమండేం పిఎస్ పరిధిలోని తూర్పుపల్లి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం





**చిన్నమండెం జనసముద్రం న్యూస్ జులై 8**
కడప-బెంగళూరు జాతీయ రహదారిపై లారీ - ఇన్నోవా వాహనం ఢీ. ఇన్నోవా ప్రయాణిస్తున్న అబ్బవరం శేఖర్ రెడ్డి అనే బోర్వేల్ యాజమాని అక్కడికక్కడే మృతి. కలకడ కు చేందిన శేఖర్ రెడ్డి రాయచోటిలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నివాసం ఉంటున్నాడు వండాడి గ్రామానికి పోయివస్తుండగా ప్రమాదం. జరిగింది మృతుడిని గుర్తుపట్టలేనంతగా తల వేరు అయి నుజ్జునుజ్జు. అవడంతో అతని శ్రేయోభిలాషులు బంధువులు, కుటుంబ సభ్యులు, ఆర్తనాదాలు వర్ణనాతితంగా ఉన్నాయి పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని కేసు నమోదు చేసి పంచనామాకు బాడీని హాస్పిటల్ పంపించారు

## కొండమాచుపల్లి టిడిపి నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, జూలై 8:**
ఒంటిమిట్ట మండలం కొండ మాచుపల్లి తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షులుగా సాను శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా అవ్వారుసుబ్బయ్య ప్రధాన కార్యదర్శులుగా సోమ వెంకటరమణ కోశాధికారిగా మామిళ్ళ పత్తయ్య గారి కృష్ణమూర్తి కార్యనిర్వహులుగా మామిళ్ల వెంకటేశ్వర్లు బొమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య మునగపాటి వెంకటరమణ కార్యదర్శులుగా చందా కేశవులు మావిళ్ళ పత్తయ్య గారి చిన్న రాజా అవ్వారు మహేంద్ర ను ఎన్నుకున్నారు ఈఎన్నిక ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు టిడిపి నాయకులుఆలూరి వెంకటసుబ్బయ్యసమక్షంలో ఎన్నుకున్నారు.

# ఏపీలో చంద్రన్న సుపరిపాలన

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తాం.
- త్రాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన కమ్మవారి పల్లి గ్రామస్తులు
- తక్షణమే స్పందించి గంటలో నూతన బోరు వేయించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- బోర్ వేయడానికి భూమిని విరాళంగా ఇచ్చిన ముమ్మనేని కుటుంబ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె
- ఎమ్మెల్యే పల్లె సింధూర కు ప్రత్యేక అభిందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసిన పెద్దకమ్మ వారిపల్లి గ్రామస్తులు





**పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, జూలై 08:-**
ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చంద్రన్న సుపరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు.కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారి పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ముందుగా పెద్ద కమ్మ వారిపల్లి గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మేళ తాళాలతో ఆ గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూర కు మహిళలు హారతులు పట్టి తిలకం దిద్దారు.తొలి ఏకాదశి వెంకటేశ్వర స్వామి దాసంగాలు పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం లో గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాజీమంత్రి ప్రత్యేకంగా హాజరయ్యారు. గ్రామానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు ముందుగా వినాయకునికి పూజ నిర్వహించారు. అక్కడి నుంచి వేంకటేశ్వర ఆలయంలోను,రాముని ఆలయంలో సీతా శ్రీరాముడికి,సత్యసాయి బాబా కు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి ఎమ్మెల్యే పర్యటించి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రం ద్వారా వెల్లడించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువుగా ఉందని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నూతన బోరు వేయడానికి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ పిలిపించారు.అక్కడికక్కడే బోరు బండి పిలిపించి కొత్తగా బోరు వేయాలని ఎమ్మెల్యే కమిషనర్ కు ఆదేశించడంతో తక్షణం బోరు వాహనం పిలిపించి నూతన బోరు వేశారు.నీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే గంట వ్యవధిలో గ్రామస్తుల అడిగిన త్రాగునీటి సమస్యకు గంటలో పరిష్కారం చూపారు. స్థలదాతలైన ముమ్మనేని కుటుంబ ముమ్మనేని వెంకట్రాముడు, ముమ్మనేని వెంకటనారాయణ మరియు వారి కుటుంబ సభ్యులు ఊరు సమస్యను తమ సమస్యగా భావించి బోరు వేయడానికి స్థలాన్ని కేటాయించారు. గతంలో త్రాగునీటి సమస్య కొరకు త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి కూడా స్థలాన్ని కేటాయించారు.అడిగిన మరుక్షణమే నూతన బోరు వేయించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి పెద్ద కమ్మవారి పల్లి గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని దీంతో అప్పుల ఆంధ్రప్రదేశ్గా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో ఒకవైపు సంక్షేమం,మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణ పనులు పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారుతాయని అన్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో రూ.477 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సుమారు 20 కోట్లతో గ్రామాల్లో సిసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు.ఈ ఐదేళ్ల కూటమి పాలనలో నియోజకవర్గంలోని 193 చెరువులు 2 రిజర్వాయర్లను హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణాజిల్లాలతో నింపుతామని తెలిపారు.అతి త్వరలో బుక్కపట్నం చెరువుకు,మారాల రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపుతామని వెల్లడించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్,పుట్టపర్తి మున్సిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి,మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు, ముమ్మనేని వెంకటనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు గంగాధర్ నాయుడు, సురేష్ నాయుడు, ఓబులేసు, మురళి, సురేష్ చౌదరి,కృష్ణ ప్రసాద్,వెంకటేష్,రామ్మోహన్ నాయుడు,ముమ్మినేని వెంకటరాముడు, భాగ్య, పలువురు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్)

- రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి 6400 కోట్ల రూపాయలు విడుదల చేయాలి
- పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహమూర్తి శేషం మహేంద్ర






**హిందూపురం,జన సముద్రం న్యూస్,జూలై 08:-**
రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్,విద్యా దీవన బకాయలు 6400 కోట్లు విడుదల చేయాలని పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ల రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహమూర్తి,శేషం మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 6400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగలం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే విద్యార్థుల కష్టాలు తీరుస్తాము విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం పరిపాలన బాగా జరిగిందని సంబరాలు చేసుకుంటున్నారు తప్ప విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోలేదని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మొదటిలో విద్యార్థులకు కావాల్సింది 6400 కోట్ల రూపాయలు అయితే 600 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు.బడ్జెట్ సమావేశాలలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలకు 2600 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కానీ నేటికీ 2600 కోట్ల రూపాయల డబ్బులు విద్యార్థుల ఖాతాలలో జమ కాలేదని పేర్కొన్నారు.కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమైన తప్ప విద్యార్థుల ఖాతాలలో డబ్బులు జమ కాలేదని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులు తమ కోర్స్ పూర్తిచేసుకుని ఫీజియంబర్స్మెంట్ అందక సర్టిఫికెట్లు కళాశాలలోని ఉండిపోవడం వలన విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినా కూడా వారు ఉద్యోగాలకు వెళ్లలేక వదులుకోవాల్సిన పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చిందని తెలిపారు.కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులకు వెళ్లలేక కూలీనాలీ పనులు చేసుకోవాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు.పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 వల్ల ఉన్నత చదువులు చదవాలను కుంటున్న విద్యార్థుల ఆశలు ఆవిరవుతున్నాయని పేర్కొన్నారు.గతంలో పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం వర్తింపజేసేది కానీ జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలో చదివే వారికి మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయడం జరుగుతోంది దానివల్ల చాలామంది ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 4600 కోట్లు విడుదల చేయాలని పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహమ్మద్ అలీ, అబ్బాస్,వంశి,మహేష్,మౌలా,అభి,చంద్ర,కార్తీక్,నవీన్,ఆదర్శ్,ప్రభాకర్,అఫ్నాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాయచోటి ప్రజలంతా రాముడితోనే ఉన్నారు..

- రాచపల్లి గ్రామం బీదవండ్లపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు (4.1) కార్యక్రమం.



**రామాపురం జనసముద్రం న్యూస్ ,జులై 08:-**
రాయచోటి ప్రజలంతా రాముడితోనే ఉన్నారని రాచపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు,రామాపురం మండలం, రాచపల్లి గ్రామం బీదవండ్లపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు...డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను, అభివృద్ధి చేసిన పనుల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి.

- సీబీఎస్ఈ అనుమతులు లేకున్న సీబీఎస్ఈ అడ్మిషన్స్ జరుగుతున్నాయని ప్రచారం చేస్తున్న స్పందించని అధికారులు.
- శ్రీ చైతన్య పాఠశాల పై పోరాటానికి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం




**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, జూలై 08:-**
ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు సత్యసాయి జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాలు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్య సంస్థలు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ విషయంపై గతంలో అనేక పోరాటాలు చేసాము.అదేవిధంగా మొన్నటి రోజున ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాములాయి వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాల ప్రభుత్వ నిబంధన పాటించకుండా పుస్తకాలు అధిక ధరలకు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని కొంతమంది సమాచారం ఇవ్వగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లి విచారించుకొని వాటిపై డి ఈ ఓ కి తెలుపగా సరే అక్కడే వేచి ఉండండి మా సిబ్బందిని పంపించి ఆ పుస్తకాలు గదిని సీజ్ చేస్తామని వారు తెలియజేయడం జరిగింది. దాంతో మేము అక్కడే బయట ఉండి వారి రాక కోసం ఎదురు చూసి వారు వచ్చిన తర్వాత లోపలికి వెళ్లి పుస్తకాలు గదిని సీజ్ చేసే సమయంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ మాపై దుర్భాషలాడి ఆ విషయం వారిపై వారికి చెప్పి ఫోన్ లో కులం పేరుతో దూషిస్తూ మాట్లాడారు.దానికి నిరసనగా అధికారుల సమక్షంలో మేము పుస్తకాలు గది బయట కూర్చోని నినాదాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు పక్కకు వెళ్ళిపోగా అక్కడే ఉన్న అధికారులు వచ్చి పుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేయడం జరిగింది.కులం పేరుతో దూషించిన శ్రీ చైతన్య పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నిబంధన పాటించని శ్రీ చైతన్య విద్యా సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.అలాగే విద్యార్థి సంఘం నాయకులపై కులం పేరు దూషించిన ఈ చైతన్య పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నామన్నారు.

# ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొని మంద కృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, మాచర్ల , జూలై 7**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం అంబేద్కర్ పార్క్ సెంటర్ లో ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని పార్క్ లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, పేరువాల పుల్లారావు, రూబెన్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన “సుపరిపాలన లో తొలి అడుగు” కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, జూలై 8**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 60,61బూతుల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం బూత్ ఇన్చార్జ్ లు, యూనిట్ ఇన్చార్జ్, వార్డు కమిటీ మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి చెప్పటం జరిగింది.



# చతుర్మసా దీక్షకు మంత్రి మండిపల్లి కి ఆహ్వానం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 8**
లక్కిరెడ్డిపల్లెలోని మార్చంగా మహాపీఠం ప్రాంగణంలో మార్గంగా మహాపీఠం పీఠాధిపతులు శ్రీ మతంగా నందగిరి స్వామి ఈనెల 10వ తేదీ నుంచి చాతుర్మాస దీక్ష ప్రారంభిస్తున్న సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి అయిన రాంప్రసాద్ రెడ్డి ని పీఠాధిపతి తో పాటు మాతంగా పీట పీఠం ధర్మాధికారి డాక్టర్ ఏ వి సుబ్బారెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ని కలిసి ఆ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. చాతర్ మాస దీక్ష సందర్భంగా ప్రతిరోజు మాతంగా మహాపీఠంలో అమ్మవారికి అభిషేకము కుంకుమార్చన వివిధ పూజలు భక్తి ప్రవచనాలు భజన కార్యక్రమాలు మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాతంగ మహాపీఠంలో ప్రతిరోజు జరుగుతాయని పీఠం ధర్మాధికారి డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి తెలియజేశారు.

# చేప పిల్లల పెంపకంలో ప్రథమస్థానంలో కరీంనగర్

## మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

**జనసముద్రం న్యూస్ జులై 8 కరీంనగర్**

కరీంనగర్ జిల్లా ఉజ్వల పార్క్ సమీపంలోని చేప పిల్లల పెంపక కేంద్రాన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి సందర్శించారు. అనంతరం మత్స్యకారుల సంక్షేమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, మేడిపల్లి సత్యం, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...

గత 10 సంవత్సరాల్లో మత్స్య శాఖలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, మొదటి సంవత్సరం చేప పిల్లల పంపిణీలో కొంత ఆలస్యం జరిగిందన్నారు.

తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. ప్రకృతిసిద్ధంగా పెరిగే చేపలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నాయని పేర్కొన్నారు.

**కరీంనగర్ కీలక కేంద్రంగా మారుతోంది**

లోయర్ మానేరు, మిడ్ మానేరు, ఎల్లంపల్లి డ్యామ్‌లు సహా అనేక చెరువుల ద్వారా చేపల ఉత్పత్తినిప్రభుత్వంవిస్తృతంగా ప్రోత్సహిస్తోందన్నారు. ఇక్కడ ఉత్పత్తయ్యే చేపలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి అవుతున్నాయని వివరించారు.చేప పిల్లల పెంపకం కరీంనగర్ జిల్లాలో ప్రథమస్థానంలో ఉందని,రాష్ట్రవ్యాప్తంగా నలుగురు జిల్లాలను కేంద్రంగా చేసుకుని చేప పిల్లల ఉత్పత్తి సాగుతోందని తెలిపారు.స్థానిక ఉత్పత్తికి ప్రాధాన్యత ఇతర ప్రాంతాల నుండి దిగుమతులకు బదులుగా స్థానికంగా మంచి నాణ్యతతో చేప పిల్లలను సరఫరా చేస్తామన్నారు.

అధికారుల పర్యవేక్షణలో సరైన విధంగా పెంపకం



కొనసాగుతోందని తెలిపారు.

**భవిష్యత్ కార్యాచరణ:**

మత్స్యకారులకు మార్కెట్ ఏర్పాటుతో పాటు, ఎగుమతులకు సహకారం, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని రకాల ప్రోత్సాహకాలు కల్పిస్తూ మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రులు భరోసా ఇచ్చారు.

# అల్లూరి జిల్లా చింతపల్లి లో మాదిగ 31 వ ఆవిర్భావ దినోత్సవం



**జనసముద్రం న్యూస్, జూన్ 8**

అల్లూరి జిల్లా చింతపల్లి లో మాదిగ31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కాలని లో జెండా ఎగరవేసి ఘనంగా మందకృష్ణ మాదిగ అరవై వ జన్మదిన వేడుకలు జరిపారు,

అనంతరం పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరిని కలిసి మాదిగల యొక్క సమస్యలను తెలియపరిచారు

సానుకూలంగా స్పందించి నా వంతు నేను అందరి కోసము తప్పక కృషి చేస్తాను అని మాట ఇచ్చిన గిడ్డి ఈశ్వరి.ప్రత్యేకంగా

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి నుండి ఎమ్మార్పీఎస్ అల్లూరి జిల్లా మాదిగ దండోరా ఇన్చార్జి కె. మంగరాజు, అరకు పార్లమెంట్ ఎస్సీ సెల్ చైర్మన్ కుందూరు రాజు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కుందూరు వెంకట్రావు సమావేశంలో హాజరయ్యారు

ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ అల్లూరి జిల్లా ఇన్చార్జి కె.మంగరాజు మాట్లాడుతూ

ఎమ్మార్పీఎస్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటం వలన ఏ బి సి వర్గీకరణం జరిగిందని తద్వారా మన హక్కులను సాధించుకున్నాము అని, ఆయన అన్నారు,

అరకు పార్లమెంట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ కుందూరు రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాదిగ జాతికి చెందిన అనేక కుటుంబాలు ఉన్నాయని వారందరూ వెనుకబడి ఉన్నారని ప్రభుత్వ పథకాలకు నోచుకోక నివాసం ఉండటానికి గూడు లేక ఎటువంటి అభివృద్ధి లేక దయనీయ దీనస్థితిలో ఉన్నారని ఈ పరిస్థితులన్నీ మంద కృష్ణ మాదిగ దృష్టికి తీసుకుని వెళ్లి తగు న్యాయం జరిగించేలా చూడాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో చిందాడ చిన్న అంబేద్కర్‌కాలనీ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలందరు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలి

## లంబాడీల ఐక్యవేదిక డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి తేజావత్ రాంమూర్తి నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జులై 8**

మహబూబాబాద్ జిల్లా లో జులై 8వ తేదీన లంబాడీ గిరిజన సోదరసోదరీమణులు అందరూ చాందినీ రాత్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్ల భవాని( గోర్ల దాటుడు) పండుగ జరుపుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ కుమార్ జాదవ్ మరియు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ ల పిలుపు మేరకు సీరోలు మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన లంబాడీల ఐక్య వేదిక డోర్నకల్ నియోజక వర్గ కార్యదర్శి తేజవత్ రామ్మూర్తి నాయక్ కోరారు.లంబాడీలు అత్యంత పవిత్రంగా జరుపుకునే మొదటి పండుగ,ఏడు గురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండాలని,గో సంపద బాగుండాలని,తండాలలో ఎలాంటి అంటూ రోగాలు రాకుండా,రాష్ట్ర



వ్యాప్తంగా ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో మొదటి మంగళవారం కానీ రెండవ మంగళ వారం కానీ ప్రపంచ బంజారాలు జరుపుకునే పండగ సీత్ల భవాని పండుగని లంబాడీల ఆరాధ్య దైవాలు అయిన కంకాళీ (కాళిక మాత) యాడీ, తోల్జా (తులజ భవాని) యాడీ, మ్యారా మ (జగదాంబ మాత) యాడీ, సీత్ల యాడీ(సీతమ్మ మాత), మంత్రాల్(మంత్రాల్ మాత) యాడీ, హింగ్లాజ్ యాడీ(హింగ్లాజ్ మాత), ద్వాల్ అంగల్ యాడీ ఇలా ఏడు అమ్మ వార్లను కొలిచే పండుగ సీత్ల భవాని పూజ. రాష్ట్రంలో ప్రతి తండా నాయకుల,జాతి పెద్దల,కుల పెద్దల,కుల సంఘాల నాయకులను సంప్రదించి ఈ సారి రాష్ట్రం మొత్తం ఒకే రోజున జరుపుకోవడానికి రాష్ట్ర లంబాడీ నాయకులు నిశ్చయించడము జరిగిందని,కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షల పై చిలుకు జనాభా ఉన్న లంబాడీలు ఒకే రోజు జరిపి మన ఐక్యతను నిరూపించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించాలనితేజావత్ రాంమూర్తి నాయక్ కోరారు.

# వర్గీకరణ ఉద్యమంలో భాగంగా బలభద్రపురం గ్రామంలో దండోరా

**జనసముద్రంన్యూస్: బిక్కవోలు,జులై:08**

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ఉవ్వెత్తున ఎగసిన మాదిగ దండోరా ఉద్యమంలో భాగంగా బలభద్రపురం గ్రామం ఎమ్మార్పీఎస్ సభ్యులు కీలక భూమిక పోషించారు. సాక్షాత్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మాదిగల మహపాదయాత్ర అమలాపురం నుంచి మొదలైన సందర్భంగా బలభద్రపురం గ్రామంలో బస చేయడం జరిగింది. 2004 సంవత్సరం ఆరోజుల్లో బలభద్రపురం మాదిగ పేట దండోరా ఉద్యమంకు మరింత ఉత్సాహాన్ని నింపింది. అక్కడ నుంచి మొదలు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు రిలే నిరాహారదీక్షలు, రాస్తారోకోలు, ర్యాలీలు ఎమ్మార్వో ఆఫీసు ముట్టడి, ధర్నాలు ఇటువంటి అనేకమైన కార్యక్రమాలు లోను వర్గీకరణ ఉద్యమంలోను బలభద్రపురం దండోరా అలుపు లేకుండా పోరాటం చేసింది.హైదరాబాద్ దర్మయుద్ధ మహాసభ, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, మండపేట విశ్వరూప మహాసభలల్లో హాజరుకావడం.మాదిగ అమరవీరులుకు సంతాప సభలు చేయడం.మంద కృష్ణమాదిగ నాయకత్వంలో దండోరా మోత మోగించింది బలభద్రపురం మాదిగ దండోరా.

1994 జులై 7 లో తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ఈదుమూడీ గ్రామంలో పురుడు పోసుకున్న ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

నేటితో 31 వసంతాలు పూర్తి చేసుకున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం నేడు జులై 7 మరియు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినోత్సవం శుభాకాంక్షలు

వర్గీకరణ అమలు చేయడం తో

2000లోమాఅమ్మగారుప్రభుత్వఉపాధ్యాయురాలుగా నియామకం జరిగింది.




దింతో మా కుటుంబం లో నేడు మా అమ్మ గారు దురదృష్టవశాత్తుమరణించిన కారుణ్య నియామకాల్లో అన్నయ్యప్రభుత్వఉద్యోగిగావిధులు నిర్వహిస్తున్నారు. థ్యాంక్ యూ మందకృష్ణ మాదిగ అన్న

థ్యాంక్ యూ సార్ వర్గీకరణ ఆద్యుడు చంద్రబాబు నాయుడు కూటమిప్రభుత్వంకు నా కృతజ్ఞతలు – చాపల సతీష్ కుమార్(బి.టెక్)

బలభద్రపురంవర్గీకరణ తో ఉద్యోగ అవకాశాలు, విద్యాలయాలులోసీట్లు, ఉద్యోగస్తులకు పదోన్నతులు పొందడం ద్వారా మేలు .సుప్రీంకోర్టు తీర్పు తో వర్గీకరణ విజయం అడ్వకేట్ గా సంతోషాన్ని కలిగించింది. –అయినవిల్లి శేఖర్ బాబు(యం.ల్.అఫ్ లాయర్ ఫెడరేషన్మెంబర్)ధన్యవాదాలుసీఎం.సార్, ధన్యవాదాలుఎన్డీయేకూటమి.ఎమ్మార్పీఎస్ ఉద్యమం లో పయనం చేసినందుకు దాని ఫలితం కళ్ళ ముందు కనిపిస్తునందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను.కూటమిప్రభుత్వంకునా హృదయపూర్వక కృతజ్ఞతలు.బుంగరామారావు(గ్రామప్రెసిడెంట్)బల భద్రపురం.వర్గీకరణ అమలు చేయడం చాలా ఆనందంగా ఉంది.కృష్ణమాదిగ ఆకాంక్ష నెరవేరింది మా పోరాటం ఫలిస్తుంది.

# ఎస్సీ హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలి

## ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బసు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8**



మహబూబాబాద్ జిల్లా కొరివి మండల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఇంచార్జ్

నరసింహ స్వామి కి వినతిపత్రం అందజేత కొరివి మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలని లేదా ప్రస్తుత నడుస్తున్న భవన్లో నుండి వేరే భవడంలోకి మార్చాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బస్సు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఇన్చార్జ్ నరసింహస్వామి కి వినతి పత్రం అందజేశారు..

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

కురవి మండల కేంద్రంలో నడుస్తున్న ఎస్సీ బాలికల వసతిగృహం శిథిలావస్థకు చేరి చాలా సంవత్సరాలు అవుతున్న, అదే భవనంలో కొనసాగిస్తున్నారు తప్ప, వేరే భవనంలోకి మార్చడం లేదని మండిపడ్డారు.. కురవి మండలంలో ప్రభుత్వ భూమి చాలా ఉన్నా సరే, భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కృషి చేయడం లేదని విమర్శించారు.. అద్దె భవనం శిథిలావస్థలో ఉండడం వల్ల విద్యార్థి నీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు.. స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ జాటోత్రాభిషేకం నాయక్ వెంటనే స్పందించి కొరియర్ మండల కేంద్రంలో ఎస్సీ బాలికల హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ నాయకులు మహేష్, ఆకాష్ వినయ్ పాల్గొన్నారు

# విద్యార్తులను వేదిస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ నిరసన




**జన సముద్రం న్యూస్ జులై 8 మదనపల్లి, :**

మదనపల్లె ఫార్మసీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సోమవారం సబ్ కలెక్టరేట్ ఎదుట SFI నాయకులు నిరసన తెలిపారు.

ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ.. కళాశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తోందని ఆరోపించారు. ఓ విద్యార్థినిని ఫీజుల పేరుతో వేధించినా పోలీసులుయాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# 8 తరగతి అమ్మాయి పుట్టినరోజు నాడే ఆచూకీ లేదు

**జనసముద్రం న్యూస్, పీలేరు, జులై 8:**



13 సంవత్సరాల జోష్ణవి అనే అమ్మాయి ఆదివారం నుంచి కనిపించకుండా పోయిన ఘటన పీలేరు పట్టణంలో జరిగింది. వివరాలోకి వెళితే తండ్రి పేరు రాజశేఖర్ తల్లి పేరు కూచం సునీత.

ఈ అమ్మాయి పీలేరు పట్టణంలో చిత్తూరు రోడ్ లో ఉండే మహాత్మ జ్యోతిబాపూలే ఏపీఆర్జేసీ స్కూల్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న జోష్ణవిని, అదే స్కూల్లో వంట మనిషిగా పనిచేస్తున్న ఆమె తల్లి సునీత, జోష్నవి బర్తడే సందర్భంగా ఇంటికి తీసుకుని వచ్చింది. ఈ క్రమంలో 06 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఇంటి వద్ద జోష్ణవి మరియు అమ్మాయి నానమ్మ ఇద్దరూ ఇంట్లో ఉండినారు. దాని తర్వాత జోష్ణవి కనిపించలేదు. జోష్ణవి ఇంటి నుండి వెళ్లినప్పుడు కనకాంబరం మరియు నేవీ బ్లూ కలర్ గౌన్ వేసుకుని ఉండి చామన చాయ రంగు కలిగి ఎత్తు సుమారు 5 అడుగుల మూడు అంగుళాలు కలిగి ఉంటుంది. అమ్మాయి ఇంటి నుంచి వెళ్లినప్పుడు బంగారు కమ్మలు మరియు మాటీలు ధరించి ఉంది.ఈ అమ్మాయి ఎవరికైనా ఎక్కడైనా కనిపించిన యెడల ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయవలెను.

9440796745-CI, Piler,9440796744-SI, Piler

# ఫిష్ వెంకట్ ను పరామర్శించి ధైర్యం చెప్పిన

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జులై 7**

ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరిన ఫిష్ వెంకట్‌ను పరామర్శించిన మైనంపల్లి హనుమంత రావు

ఆరోగ్య సమస్యలు మరియు మూత్రపిండాల సంబంధిత చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన ప్రముఖ హాస్య నటుడు ఫిష్ వెంకట్ నీ, మల్కాజ్గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన కేవలం పరామర్శించడమే కాకుండా, ఆర్థిక సహాయం కూడా అందించారు.

ఈ సహాయ సహకారంతో ఫిష్ వెంకట్ త్వరగా కోలుకోవాలని కోరారు.

# బలభద్రపురం లో ఘనంగా 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,జులై08:**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఎస్సీ పేట లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాదిగ దండోరా జెండాను ఆవిష్కరణ చేసిన గ్రామ ఎన్డీయే కూటమి నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు . మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు .

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్,మంద కృష్ణ మాదిగ సేవలు చిరస్మరణీయం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు గ్రామ తెలుగుదేశం నాయకులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి ఎంపీటీసీ-3 చిన్నం వీర్రాఘవ రెడ్డి , సర్పంచ్ బుంగ రామారావు, నీటి సంఘం అధ్యక్షుడు దత్తుడు సుబ్బారెడ్డి, సలుమూరి అయ్యప్ప బీసీ నాయకులు,డోకుబుర్ర



యోసేబు ,అయినవిల్లి శేఖర్ బాబు అద్వకేట్, ఎన్.చిన్న, చాపల సతీష్ కుమార్,డోకుబుర్ర సుబ్బారావు, బుంగ వెంకటేష్,డోకుబుర్ర రవి,ఉండ్రాసపు గంగరాజు,పలివెల యెహూను మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన కార్యవర్గం ఎన్నిక

**చొప్పదండి(జనసముద్రం న్యూస్)జులై08:**

ఆర్నకొండ హనుమాన్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా సింగిరెడ్డి భూమిరెడ్డి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శిగా గోపీ జనార్దన్ రెడ్డిని ఎన్నుకోగా వైస్ ప్రెసిడెంట్గా నోముల రాజిరెడ్డి ట్రెజరర్ గా నర్ర ప్రభంజ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.

తమ ఎన్నికకు సహకరించిన వారికి ధన్యవాదములు తెలిపిన హనుమాన్ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు.

## వన మహోత్సవ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 08**

ఉట్నూర్ మండలంలోని కేబి కాంప్లెక్స్ లో గల గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు సోమవారం పాల్గొని అధికారులతో ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటిన మొక్కలను పరిరక్షించాలని చెట్ల వల్ల మానవాళికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వన మహోత్సవం కార్యక్రమం గ్రామ గ్రామాలలో చెట్ల నాటి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు కూడా తన ఇంటి పరిసరాలలో చెట్లను నాటి పరిరక్షించుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకుమంచి పేరును తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీడీవో రాంప్రసాద్. ఎంపీ ఓ సుధీర్. ఉట్నూర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్



ఏవో శంకర్. ఈజీఎస్ ఏపీవో రజనీకాంత్ . ఈసి విజేష్. కళాశాల ప్రిన్సిపాల్ మనీషా. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగంజిల్లాకన్వీనర్లింగంపల్లిచంద్రయ్య. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏగ్బాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసండ్లప్రభాకర్. మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్. మర్సుకొల తిరుపతి. జాదవ్ రాజేష్. కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జులై 9వ తారీకు జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ఐఎఫ్టియు ఏరియా కమిటీ నాయకులు పసునూరి రాజమల్లు




**జనసముద్రం న్యూస్ కొత్తగూడ,జులై 8 :**

కొత్తగూడ మండల కేంద్రంలోని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో ఐఎఫ్టియుఏరియాకమిటీనాయకులుపసునూరి రాజమల్లు ఆధ్వర్యంలో జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

కార్మికుల హక్కులను కాలరాస్తూ పది గంటల పని దినాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం

అవలంబిస్తున్న వైఖరిని వ్యతిరేకించాలని కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి ఎనిమిది గంటల పని దినాలను అమలు చేయకుండా నేడు మరో రూపంలో 10 గంటలు పని చేయాలి అనే విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకొని 282 జీవోను వెంటనే రద్దు చేయాలని రద్దుచేసి కార్మికులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు

ఈకార్యక్రమంలోఐఎఫ్టియు నాయకులు బుచ్చి రాములు. వెంకన్న.రాయుడు.లక్ష్మయ్యబాబి.రవి. పుల్లక్క కార్మికులు పాల్గొన్నారు

## తండ్రి కుమారుడు మృతి నల్గొండలో తీవ్ర విషాదం

**జనసముద్రం న్యూస్ జూలై 8 నల్గొండ జిల్లా:**

ఆగి ఉన్న కారును కంటైనర్ ఢీకొనడంతో కారులో ఉన్న తండ్రి కుమారుడు మృతి చెందిన ఘటన తిప్పర్తి మండలం రాయినిగూడెం స్టేజి వద్ద ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది హైదరాబాద్ నుంచి గుంటూరు వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన ఆపిన కారును కంటైనర్ ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో గుంటూరుకు చెందిన తండ్రి నాగేశ్వరరావు( 44) కొడుకు అభిషేక్ (21) మృతి చెందగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తిప్పర్తి ఎస్ఐ శంకర్ తెలిపారు




## గ్రామీణ ఆర్థిక అభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర పై విద్యార్థులకు అవగాహన




**జనసముద్రం న్యూస్ జులై 8 హుజురాబాద్**

సోమవారం రోజు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం జూపాక ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ చెల్పూర్ నందు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది..

ఇందులో గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ ,సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్అశోక్‌కుమార్,ఇంచార్జ్ప్రధానోపాధ్యాయులుశ్రీదేవి,ఉపాధ్యాయులు పవన్, జూపక సహకార సంఘం కార్యదర్శి రాజిరెడ్డి హాజరైనారు.

## ఉమ్మడి నల్గొండలో డిసిసి పదవులకు తీవ్ర పోటీ




**జనసముద్రం న్యూస్ జూలై 8 నల్గొండ జిల్లా**

ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలు ఎప్పుడు ఆశక్తికరమే తాజాగా జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవులపై ఉత్కంఠ నెలకొంది త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులు డిసిసి కీలకం కానుండడంతో పదవుల కోసం నల్గొండ సూర్యాపేట యాదాద్రి జిల్లాల నుంచి ఒక్కో జిల్లాలో ఇద్దరు ముగ్గురు నేతలు తీవ్రంగా పోటీ పడుతున్నారు నేతలు ఇప్పటికే పైరవీలు మొదలుపెట్టారు సామాజిక సమీకరణాల దృష్య ఎంపికలు ఉండే అవకాశాలు ఉన్నాయని సమాచారం

## శ్రీ శ్రీ నగర్ ఇందిరా నగర్ బస్తీల సమస్యల్ని తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**జనసముద్రం న్యూస్,జులై 8 కూకట్పల్లి ప్రతినిధి**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్లోని శ్రీశ్రీ నగర్, ఇందిరా నగర్ బస్తీలో పర్యటించి ప్రజల సమస్యల తెలుసుకుని సమస్యల్ని పరిష్కారం దిశగా అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు...

ఈ సందర్భంగా బస్తీల్లో నెలకొన్న డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సదుపాయాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్ రూపురేఖలు మారాయని ఒకప్పుడు ఈ ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలైన డ్రైనేజ్, రోడ్లు, విద్యుత్ వ్యవస్థలు ఉండేవి కావని.. మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కాలనీ రూపురేఖలు మార్చామని అన్నారు... అతి త్వరలోనే పెండింగ్ పనులు కూడా పూర్తిచేసి అత్యంత సుందరంగా ఈ కాలనీలు తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ మొదలగు అన్ని విభాగాల అధికారులు బస్తీ వాసులు పాల్గొన్నారు..

## కేంద్రంలోని మోడి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జులై.08)జనసముద్రం న్యూస్ భువనగిరి:**

కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక,వ్యవసాయకార్మికుల,పేదలప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె,గ్రామీణ నిరసనలను అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.సోమవారం రోజున సుందరయ్య భవన్,భువనగిరిలో ప్రజా సంఘాల సంయుక్త సమావేశం రైతు సంఘం జిల్లా నాయకులు ఏదునూరి మల్లేశం అధ్యక్షతన జరగగా

ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి,కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించాలని,ఎం.ఎస్.పి హామీలను అమలు చేసి రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని,ఉచిత వ్యవసాయ రుణాలు ఇచ్చి వ్యవసాయ పరికరాలకు రాయితీలు కల్పించి ఇవ్వాలని,ఉపాధి హామీని బలోపేతం చేసి రూ.2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేసినారు.సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ రూ.600 ఇవ్వాలని కోరారు. జన భద్రత కోసం ఆహార భద్రత కల్పించాలని,





ప్రతి ఒక్కరికి 10 కిలోల బియ్యం తోపాటు 14 రకాలనాణ్యమైననిత్యావసర సరుకులు అందించాలని ప్రభుత్వానికి సూచించారు.ఇండ్లు లేని పేదలందరికీ ఇంటిస్థలాలిచ్చిఇంటినిర్మాణంచేసిఇవ్వాలని,భూమిలేని పేదలకు రెండు ఎకరాల ప్రభుత్వం ఇచ్చి సేద్యం చేసుకుంటున్నా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని అన్నారు.ఇప్పటికైనా విద్యుత్ ప్రైవేటీకరణవిరమించుకోవాలని,దళిత,గిరిజన,ఆదివాసి,మహిళలహక్కులనుకాపాడిరక్షణకల్పించాలని, మనువాదాన్ని తిరస్కరించి భారత రాజ్యాంగాన్ని కాపాడాలని,వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టం తీసుకురావాలి అన్నారు.భూమి లేని రైతులకు గుర్తించి వారికి సామాజిక భద్రత,బ్యాంకు రుణాలు ఇవ్వాలని,ప్రతి పౌరుడికి నెలనెలా నిరుద్యోగ భృతి రూ.10 వేలు ఇవ్వాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని,పెరుగుతున్న ధరలను అరికట్టాలనే డిమాండ్స్ తో ఈనెల 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ నిరసనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిరసనలు చేపట్టి జిల్లా కేంద్రంలోనిర్వహిస్తున్నప్రదర్శన,ర్యాలీలో,ఆందోళనలో రైతులు,కార్మికులు,వ్యవసాయ కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,జిల్లా కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య,కొండపురం యాదగిరి,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండ అశోక్,ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి,రైతు సంఘం మండల కార్యదర్శి జిట్టా అంజిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు మచ్చ భాస్కర్,రజక వృత్తి దారులు సంఘం మండల నాయకులు ఐతరాజు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న లక్షెటిపేట మోడల్ డిగ్రీ కాలేజ్ నైట్ వాచ్మెన్ నీ విదుల నుండి వెంటనే తొలగించాలి:ఆదివాసి విద్యార్థి సంఘం నాయకుడు సీడం జంగు పటేల్

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ జూలై 08**

ఖానాపూర్ నియోజకవర్గంలోని మంచిర్యాల జిల్లా లక్షే పేట పట్టణ కేంద్రంలోని మోడల్ డిగ్రీ కాలేజీ నైట్ వాచ్మెన్ శనిగారపు సన్నీ న్నీ విధి నిర్వహణలో విద్యార్థులజీవితాలతోవారిభవిష్యత్తుతోఆడుకుంటున్న వాచ్మెన్ని వెంటనేవిధుల నుండి శాశ్వతంగా తీసివేయాలని ఆదివాసి విద్యార్థి సంఘం ..సిడం జంగుదేవ్ పటేల్ కోరారు

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

లక్షెటిపేట మోడల్ డిగ్రీ కాలేజ్ నైట్ వాచ్మెన్ శనిగారపు సన్నీ నీ వెంటనే విదుల నుండి తొలగించాలి అని డిమాండ్ చేశారు

కాలేజీ విద్యర్థులనీ కాలేజీ కి వెళ్ళనివ్వకుండ పార్టీ



మీటింగ్ లకు పంపుతూ రాజకీయ నాయకుల వద్ద డబ్బులు తీసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నాడు అలాగే హాస్టల్ విద్యార్థుల్ని మభ్యపెట్టి డబ్బులు ఆశ చూపి క్యటరింగ్ లకు సప్లై చేస్తున్నాడు విద్యార్థులకు మాదక ద్రవ్యాలు అలవాటు చేస్తున్నాడు

అసలు నైట్ వాచ్ మెన్ డే లో కాలేజీ లో ఏం చేస్తున్నాడు? డే లో కాలేజీలో ఏం పని? అక్కడున్న సీసీ కెమెరాల్లో క్లియర్ గా చూపిస్తుంది

మాట వినని విద్యార్థుల్ని బెదిరించడం భయపెట్టడం శనిగారపు సన్ని కి మామూలే ఓపెన్ ఎగ్జామ్ రాసే విద్యార్థులదగ్గరినుండి చందాలు వసూలు చేస్తున్నాడు అధికారులు విచారణ జరిపి శనిగారపు సన్నీ నీ విధుల నుండి తొలగించి విద్యార్థుల భవిషత్తు నీ కాపాడాలని అధికారులని డిమాండ్ చేస్తున్నాం

ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిడాం జంగు దేవ్ పటేల్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మంగం దీపక్, పెందుర్ తుకారాం, ఉపాధ్యక్షులు, మోతిరాం,కొమరం కోటేశ్వర రావు, తుడుం దెబ్బ అధ్యక్షులుత్రిమూర్తి,జనార్ధన్, బపురావు,గోద్రు రావు, పాల్గొన్నారు

## ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి – సమ్మెకు సిపిఎం మద్దతు -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి



**యాదాద్రి భువనగిరిజిల్లా ,జులై.08,జనసముద్రం న్యూస్ :**

బీబీనగర్ మండల కేంద్రంలో కందాడి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ 8 గంటల పని నుండి 10 గంటల వరకు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను బీబీనగర్ మండలంలో జయప్రదం చేయాలని కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

కేంద్రంలో 11 సంవత్సరాలకు పైగా పరిపాలన చేస్తున్నబిజెపిప్రభుత్వంకార్మికులు,రైతులు,వ్యవసాయ కార్మికులు,మహిళలు,యువజనులు,విద్యార్థులు,వృత్తి దారుల సమస్యలను పరిష్కరించకపోగా వీరిపై నిత్యావసర వస్తువుల ధరలు పెంచి మరిన్ని భారాలను మోపిందని అన్నారు.దేశంలో కొద్దిమంది కార్పొరేట్‌శక్తులకు,పెట్టుబడుదారులకు,ధనవంతులకు రాయితీలు ఇస్తూ వారికే మరిన్ని లాభాలు చేకూర్చే విధంగా విధానాలను రూపొందిస్తున్నదని అన్నారు.ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చేసికార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు విధివిధానాలను తయారు చేసిందని అన్నారు.ఇవి గనక మన తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగితే పరిశ్రమల్లోపనిచేసేటువంటికార్మికులకుఇప్పటివరకు పొందిన సౌకర్యాలు,హక్కులు కోల్పోతారని అన్నారు.ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు ధరను నిర్ణయించే అధికారం రైతుకు లేకపోవడం వల్ల మధ్య దళారులతో రైతులు మోసపోతున్నారని అన్నారు.స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయకుండా,కనీస మద్దతు ధరపై పార్లమెంట్ లో చట్టం చేయకుండా నామమాత్రంగా మద్దతు ధర పెంచుతున్నట్లుగా నిర్ణయించడం రైతాంగాన్ని వంచించడమే అవుతుందని అన్నారు.ఉపాధి హామీ కార్మికులకు బడ్జెట్లో నిధులు తగ్గించి వారి ఉపాధిపై దెబ్బతీస్తుందని అన్నారు.సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పిస్తూ,రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే బిజెపి ప్రభుత్వం మాత్రం ఈ పథకాన్ని ఎట్లా ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందన్నారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినటువంటి బిజెపి ప్రభుత్వంఉన్న ఉద్యోగాలను ఊడపీకుతుందని,అనేక పరిశ్రమల్ని మూసేస్తుందని అన్నారు.

అంబానీ,ఆదానీలకుదేశసంపదను దోచిపెడుతుందని తెలిపారు.

పైగా కలిసి ఉన్న శ్రమజీవులను మతం పేరుతో, కులం పేరుతో,ప్రాంతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూఐక్యతనువిచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. మహిళల పైన,దళితుల పైన,గిరిజనుల పైన, మైనార్టీలపైనదాడులునిత్యకృత్యమయ్యాయనిఅన్నారు .అందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలందరూ రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.మండలంలోని అన్ని పరిశ్రమలు స్వచ్ఛందంగా మూసేసి నిరసన తెలుపాలన్నారు.గ్రామాల్లోకార్మికులు,రైతులు,వ్యవసాయ కార్మికులు,వృత్తిదారులు నిరసన తెలిపి మండల కేంద్రంలో జరుగు ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు ఎరుకలి బిక్షపతి,రేసురామచంద్రారెడ్డి,బాలబోయినజంగయ్య, మాదాలశివకుమార్,చింతలసుబ్బారెడ్డి,అరిగెరామస్వామి,బద్దం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు శివానుగ్రహం పొందాలి:-మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్







**జనసముద్రం న్యూస్ జూలై 08: డిండి :**

ప్రతి ఒక్కరు శివానుగ్రహం పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారంతొలిఏకాదశిపర్వదినాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని శేషాయిగుంటగ్రామంలోనిశివాలయంలోదేవరకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని ఆయన కోరారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రవీంద్ర కుమార్ ను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు రాజినేనివెంకటేశ్వరరావు,పిఎసిఎస్‌చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు,తవక్లాపూర్‌మాజీ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య,బిఆర్ఎస్ డిండి పట్టణాధ్యక్షుడు గిరమోని శ్రీను,అర్చకులు వెంకటాచారి, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్

## వికారాబాద్ జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేసిన సిఐటియు ప్రజా సంఘాల నాయకులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 8)**

తాండూరు మండలం చేనిగేష్ పూర్ గ్రామంలో ఎరుకలకులానికి చెందిన మహిళలను మానసికంగా వేధింపులకు గురిచేసి,శారద బస్వరాజ్ కుటుంబం పై కులం పేరుతో దూషించి దాడి చేసిన అగ్రకుల పెత్తందారులను అరెస్టు చేయాలని వికారాబాద్ జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేసారు.ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ బుస చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం వెంకటయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యు మల్కయ్య,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలను కులం పేరుతో దూషించి,దాడులు, దౌర్జన్యాలు అవమానించడం జరుగుతున్నాయని అన్నారు. స్థానికంగా తాండూరు నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీలపైదాడిచేసిన వారిని అరెస్టు చేయకుండా, కఠినంగా శిక్షించకుండా నిర్లక్ష్యం చేస్తున్న తాండూరు డిఎస్పి పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.తాండూరు మండలం చేనిగేష్పూర్ గ్రామంలో ఎరుకల కుటుంబానికి



చెందిన శారద బస్వరాజ్ వారి తండ్రి కిష్టప్ప లక్ష్మి శిల్ప ట్రాక్టర్ పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న వారిని గ్రామంలో రోడ్డు పైన రమేష్ గౌడ్ ఇంటి దగ్గర అడ్డుకొని ఎరుకల మహిళలను వేధింపులకు గురిచేసి నానా బూతులు తిడుతూ కులం పేరుతో దూషించి, బహిరంగంగా అవమానించి,దాడి చేసిన అదే గ్రామవాసులు అగ్రకులానికి చెందిన రమేష్ గౌడ్ నరేందర్ గౌడ్,నాని గౌడ్,నరేష్ గౌడ్, పవన్ గౌడ్ అందరు కలిసి ముకుమ్మడిగా ఎస్టీ ఎరుకల కుటుంబానికి చెందిన మహిళలు లక్ష్మి,శారద బస్వరాజును చేనిగేష్ పూర్ గ్రామంలో రోడ్డు పైన అడ్డుకొని మహిళలపైన దాడి చేసిన వారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి, వారిని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న తాండూరు డిఎస్పి పై చర్యలు తీసుకోవాలని ఈ రోజు వికారాబాద్ జిల్లా ఎస్పీని కలిసి పిర్యాదు చేసిన బాధితులు ప్రజా సంఘాల నాయకులు కఠిన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.ఎరుకల కుటుంబం పై దాడి చేసిన నిందితులని వెంటనే అరెస్టు చేయాలని లేకపోతే వికారాబాద్జిల్లాఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు, తెలంగాణ రాష్ట్ర డీజీపీకి పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులుబుగ్గప్ప సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య కృష్ణ లక్ష్మణ్ సత్తయ్య బాధితులు బస్వరాజు,శారదా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత మంద కృష్ణా మాదిగ

- ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త
- వృద్ధులు,వితంతువు,వికలాంగుల పెన్షన్ ప్రదాత.
- పేదలకు కడుపునిండా భోజనం అందాలంటే రేషన్ బియ్యం వాట పెంచాలని కొట్లాడిన నేత.
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.
- ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అంబాల రవీందర్ మాదిగ.

**జనసముద్రం న్యూస్ జులై 8 ఎల్కతుర్తి మండలం**

పేదవాడికి కడుపునిండా భోజనం అందాలంటే రేషన్ కార్డు ద్వారా ఒక్కొక్కరికి 15 కిలోల నాణ్యమైన బియ్యం అందజేయాలని కొట్లాడిన నేత మందకృష్ణ మాదిగని కొని ఆడినారు ఎమ్మార్పీఎస్ సోమవారం రోజున ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 వసంతంలోకి చేరుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి చింతలపల్లి గోపాల్ పూర్ వల్లభపూర్ తదితర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరగగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మండల కోఆర్డినేటర్ అంబాలరవీందర్మాదిగహాజరై జెండా ఆవిష్కరణలు చేశారు

ఈ సందర్భంగా అంబాల రవీందర్ మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఏబిసిడి వర్గీకరణ పోరాట ఫలితంగా వర్గీకరణ సాధించుకున్న సంవత్సరముగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ పోరాటంతో పాటు రాష్ట్రంలో అనేక సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుట్టి పోరాటా అనంతరం ఫలితాలు కూడా సబండ వర్గాలకు అందించిన జెండా ఎమ్మార్పీఎస్ జెండా అని తెలిపారు

ప్రతి నిరుపేద కుటుంబం కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేసుకుంటున్నారు అంటే ఎమ్మార్పీఎస్ నడిపినగుండెజబ్బులపోరాటఫలితంగా అవతరించిదే ఆరోగ్యశ్రీ పథకమని పేర్కొన్నారు రాష్ట్రంలో వికలాంగులను చిన్న చూపు చూస్తున్న సమాజంలో వారికి ఆత్మగౌరవంగా వారి కుటుంబాలకు వికలాంగులు భారం కాకుండా వారితోపాటు వితంతువులు వృద్ధులకు పెన్షన్ ఉద్యమం నడిపి నేడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పెంపుకు కారణం ఎమ్మార్పీఎస్ జెండా అని అన్నారు రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ఏడ అన్యాయం జరిగిన వారి తరపున కలబడి నిలబడి పోరుచేసి న్యాయం జరిగే దాకా అండగా ఉంది ఎమ్మార్పీఎస్ జెండాని తెలిపారు అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీ ఎస్ మండల కోఆర్డినేటర్ అంబాల రవీందర్ మాదిగ తో పాటుగా మండల సీనియర్ నాయకులు మేకల రవీందర్ మాదిగ



అంబాల సంపత్ మాదిగ మండల కో ఇన్చార్జి (మండల ప్రధాన కార్యదర్శి) అడ్డూరి అనిల్ మాదిగ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ మండల ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు గొల్లమందల చరణ్ మాదిగ అడ్డూరి నవీన్ మాదిగ మాజీ సర్పంచ్ అడ్డూరి కొమురయ్య, హింగే రాజేశ్వరరావు మాజీ ఎంపీటీసీ బొంకూరి కొమురయ్య బుస్సరి శివాజీ మాజీ వార్డ్ మెంబర్ హింగె రాజేశ్వరరావు, చిలుముల రమేష్, కరుణాకర్, మొండయ్య, కొమురయ్య, బాబు మజ్ను సుధాకర్ ఆనంద్ ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ రామంచ స్వామి, రవి, అశోక్, శనిగరపు వంశీ మాదిగ, ప్రధాన కార్యదర్శి బొంకూరి అశోక్ మాదిగ, కార్యదర్శి బొంకురి ప్రభాకర్ మాదిగ,ప్రచార కార్యదర్శి బొంకూరి ప్రశాంత్ మాదిగ, కోశాధికారి చుంచు ప్రవీణ్ మాదిగ,సంయుక్త కార్యదర్శి మైస ప్రశాంత్, గోపాల్ పూర్ గ్రామ అధ్యక్షులు జూపాక సదానందం, పోగుల చిరంజీవి, జూపాక మధుకర్, మారెపల్లి సరోజన,జూపాక రమేష్,కుల పెద్దలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనారు

# ముత్యాలమ్మగూడెం పాఠశాలలో మాక్ ఎలక్షన్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జులై 8**

మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రజాస్వామ్య విద్యకు నాంది పలికేలా మాక్ ఎలక్షన్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ధారావత్ కోటీశ్వరి మేడం ఆదేశానుసారంగా స్కూల్ పీపుల్ లీడర్ (ఎస్పిఎల్), హాస్టల్ పీపుల్ లీడర్ (హెచ్పిఎల్) ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎస్పిఎల్ కోసం ఐదుగురు, హెచ్పిఎల్ కోసం నలుగురు విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు.

నామినేషన్ల సమర్పణ నుంచి ఓట్ల లెక్కింపువరకు విద్యార్థులే ప్రతిదీ నిర్వహించడం విశేషం. అభ్యర్థులు నినాదాలు, పోస్టర్లు, చిన్న ర్యాలీలతో ప్రచారం నిర్వహించగా,ఇతరవిద్యార్థులు ఓటర్లుగా పాల్గొనడం ద్వారా ఎన్నికల గౌరవం నేర్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ జయసుధ, ఉపాధ్యాయులుమొగులయ్య,బద్రు, శరమేష్, రాము, ధనలక్ష్మి, రవీందర్, దేవేందర్, హుస్సేన్ భరత్, తదితరులు ప్రాముఖ్యంగా పాల్గొన్నారు.



మాక్ఎలక్షన్విద్యార్థుల్లోనాయకత్వలక్షణాలు,బాధ్యతా యుతభావన,ప్రజాస్వామ్యచైతన్యాన్ని పెంచింది.

పాఠశాల స్థాయిలోనే ఇటువంటి అనుభవం పిల్లల భవిష్యత్కి దిక్సూచి అవుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# బేతోలులో ఘనంగా మొహర్రం వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జులై 8**

మహబూబాబాద్మున్సిపాలిటీ పరిధిలోని బేతోలులో గ్రామంలో సోమవారం ముస్లింలు మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింల ప్రధాన పర్వదినాల్లో ఒక్కటైనా మొహర్రం పండుగ హుస్సేన్ హసీన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం పీరిల రూపంలో తయారు చేసి.

వాటికి తొమ్మిది రోజులు ప్రార్థనలు చేసి పదో రోజు తెల్లవారు జామున నిమజ్జనం చేస్తారు. గ్రామంలో మొహర్రం అత్యంత వైభవంగా జరిగింది. మత సామరస్యానికిప్రతీకగాహిందూముస్లింలుసోదరభావంతోమొహరంవేడుకలుపల్లెల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హిందూ ముస్లిం భక్తులు పెద్ద ఎత్తున సవార్లకు పూలు ఊదు రంగులు దట్టీలు కుడకలు బెల్లం తయారు చేసిన బాసింగాలు తొట్టెలు ఇచ్చి. మొక్కులు చెల్లించుకున్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి వివిధ కూడళ్లలో డప్పు చెప్పుల మధ్య పీరీల ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి చెరువుల్లో నిమజ్జనం చేశారు.

మత పెద్దలు మొహరం కమిటీ బాధ్యులు షేక్ యూసుఫ్. షేక్ మస్తాన్. షేక్ షరీఫ్. ఖాదర్ బాబా. షేక్షబ్బీర్. షేక్ పాషా. షేక్ ఖయ్యూం. షేక్ ఖాజా. షేక్లతీఫ్. షేక్ జావిద్. షేక్ ఫిరోజ్. షేక్ రహీం. షేక్ నజీర్. షేక్ ఇమామ్. షేక్ ఇమ్రాన్. షేక్ జానీ.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిదిగా పాల్గొన్న మాజీ ఎంపీటీసీ పడగల్ల అంబరయ్య

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూలై 8)**

పెద్దేముల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావదినోత్సవవేడుకలనిఘనంగానిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాని ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రమేష్ మాదిగ,జిల్లా అద్యక్షులు మల్లికార్జున్ మాదిగ,మాజీ ఎంపీటీసీ పడగల్ల అంబరయ్య మాట్లాడుతు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ని స్థాపించి మాదిగల కోసం చేసిన కృషిని కొనియాడారు.

గత 30 సంవత్సరాలుగా మాదిగల కోసం ఎనలేని పోరాటాలు చేస్తున్నారని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటం చిరస్థాయిగా చరిత్రలో నిలుస్తుందని అన్నారు.ఇక ముందు కూడా మాదిగల అభివృద్ధి కోసం భవిష్యత్ లో మరిన్ని పోరాటాలు చేస్తామని అన్నారు.మంద కృష్ణ మాదిగ 60 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్కట్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల ఎమ్మార్పీఎస్ అద్యక్షులువంశీ,ఉపాద్యక్షుడువెంకట్,ప్రధానకార్యదర్శిజైపాల్,కార్యదర్శిసాయికుమార్ జై భీమ్,అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# దేవరకొండలో కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎం ఈ ఓ మాతృనాయక్

**జనసముద్రం న్యూస్ జూలై 8 నల్గొండ జిల్లా దేవరకొండ**

దేవరకొండ కేజీబీవీ పాఠశాలను ఎంఈఓమాతృనాయక్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు 10వ తరగతి విద్యార్థులచే పాటలు చదివించి కొన్ని ప్రశ్నలు అడిగే సమాధానాలు రాబట్టారు విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో వారికి అందుతున్న సౌకర్యాలు బోధన తీరును అడిగి తెలుసుకున్నారు

విద్యార్థులు సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించాలని టీచర్లకుసూచించారునిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని సూచించారు



# కాకతీయ స్నాతకోత్సవ వేడుకల్లో రఘుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పట్టా ప్రదానం.

## సాతూరి రఘుకు అవార్డు ప్రధానం

**జనసముద్రం న్యూస్ జులై 8 ఎల్కతుర్తి మండలం**

సోమవారం కాకతీయ యూనివర్సిటీ 23వ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ హాజరై పిహెచ్డి పూర్తి చేసిన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రమనికి చెందిన సాతూరి రఘుకు అవార్డు ప్రధానం చేశారు.

కాకతీయ యూనివర్సిటీలో డాక్టర్ సాతూరి రఘు రీసెర్చ్ స్కాలర్ గా సోషల్ ఇంపాక్ట్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ డిగ్రీడేసన్ ఏ సోషియాలజీ కల్ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన చేశాడు.అందుకుగాను సోమవారం పిహెచ్డి పట్టా ప్రధానం చేయడం జరిగింది.




ఈ సందర్భంగా కాలేజీ మిత్రులు బంధువులు కుటుంబ సభ్యులు పలువురు సాతూరి రఘును అభినందించారు.

# పొలాలకు దారిని పునరుద్ధరింపజేసిన తహసీల్దార్



**జనసముద్రం న్యూస్ జూలై 08: డిండి :**

పొలాలకు వెళ్లే దారి లేకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పక్క పొలం రైతులు దారి విడవకపోవడంతో నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని జాల్ తండా పంచాయతీ పరిధిలోని కొత్త తండాకు చెందిన సంభంధిత పొలాల రైతులు ఇటీవల తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ అంబటి ఆంజనేయులు శనివారం విచారణ చేపట్టారు. రైతుల పొలాలకు ఇబ్బంది కలగకుండా బాటను విడవాల్సిందేనని,బాటకు అడ్డంగా పెట్టిన రాళ్లను తొలగించి పొలాలకు బాటను పునరుద్దరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరైనా స్వాధీనపరుచుకున్న చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.గతంలో పొలాలకు ఉన్న బాటలను ఎవరైనా ఆక్రమించిననూ,బాటలను మూసివేసిననూ ఉపేక్షించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ. వెంకట్,ఎస్సై రాజు,సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు సమస్యల్ని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరీక్షిస్తానని హామీ ఇచ్చిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 8:**

కూకట్పల్లి నియోజకవర్గం లో అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే డివిజన్ లోని బిజెపి సంస్థాగత విషయాలపై బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులుపులిగోళ్ళశ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం నందు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు, డివిజన్ లోని కాలనీ అధ్యక్షులు బస్తీ కమిటీ అధ్యక్షులు రోడ్ల డ్రైనేజీల వ్యవస్థ సరిగ్గ లేదని, నూతన కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, కొత్త బోర్వెల్ వేయించి నీటి సమస్య తీర్చాలని, స్మశాన వాటికల అభివృద్ధి చేయాలని ఇలాపలుసమస్యలనువడ్డేపల్లిరాజేశ్వరరావుకితెలియజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ

ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలియజేశారు, తదనంతరం డివిజన్ లోని నాయకులు కార్యకర్తలు



అందరూ కలిసి సమిష్టిగా పనిచేసి పార్టీ యొక్క పటిష్టతకు కృషి చేయాలని రాష్ట్ర పార్టీ ఇచ్చేటువంటి కార్యక్రమాలు అన్నిటిని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయ్, డివిజన్ నాయకులు వెంకటరామిరెడ్డి,మోహన్ గౌడ్,శర్మ,శ్రావణ్, అంకిత్ సింగ్ స్థానిక ప్రజలు,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ రైడ్స్ లో డిప్యూటీ తహసిల్దార్ అరెస్ట్

**జనసముద్రం న్యూస్ జూలై 8 నల్గొండ జిల్లా :**

నల్గొండ సివిల్ సప్లై ఆఫీసులో ఏసీబీ దాడులు నిర్వహించింది పిడిఎస్ బియ్యంతో పట్టుబడిన వాహనాలను కోర్టు నుంచి విడిపించడానికి రూ 70000 డిమాండ్ చేసిన డిప్యూటీ తహసిల్దార్ జావేద్ ను అరెస్టు చేశారు బాధితుల ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించగా జావేద్ డబ్బులు డిమాండ్ చేసినట్టుగా అంగీకరించాడని తెలిపారు లంచం తీసుకోకుండా డిమాండ్ చేసిన నేరంగా పరిగణిస్తామని అధికారులు పేర్కొన్నారు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలని అభ్యర్థించారు ఏసీబీ తెలంగాణను



సోషల్మీడియాప్లాట్ఫారంలద్వారాకూడా అభ్యర్థించవచ్చు వాట్సాప్ నెంబర్ 9440446106 ఫిర్యాదు చేసిన బాధితుడిపేరుమరియువివరాలుగోప్యంగాఉంచబడతాయని పేర్కొన్నారు



# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ జూలై 08: డిండి :**

ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు జంతుక రేణయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి,ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంలోఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రేణయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానం గురించి,సాధించిన విజయాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకుంట్ల కుమార్,ఎదురు రామకృష్ణ,శ్రీను, సలయ్య,అనిల్,చిరంజీవి, శ్రవణ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

- నిరుపయోగంగా ఉన్న మహిళ ఐటిఐ కళాశాలలో అడ్మిషన్లు జరిగేటట్లు అధికారులు చొరవ తీసుకోవాలి
- మహిళా విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చి,మహిళలు అభివృద్ధి చెందడానికి దోహదపడాలి
- ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.08) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:**

మేడ్చల్ మల్కాజ్ గిరి కలెక్టరేట్ కార్యాలయంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధి

కొండాపూర్ లో ప్రభుత్వం మరియు హెచ్ఏఎల్ వారు ఏర్పాటు చేసిన మహిళ ఐటిఐ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోమాజీ కార్మిక శాఖ మంత్రి హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ బాలనగర్ హైదరాబాద్ కార్పొరేట్‌సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ నిధులతో సుమారు 2 ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన భవనం టెక్నికల్ ఇన్వెస్ట్మెంట్ తో అన్ని సమకూర్చిన బాలికల ఐటిఐ కళాశాల బిల్డింగ్ నిరుపయోగం ఉన్నది.గత సంవత్సరం డిసెంబర్ 10 నా సుమారు 8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భవన ప్రారంభానికి మేడ్చల్ జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే మరియు హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ వారిచే అట్టహాసంగా వారి చేతుల మీదుగా ప్రారంభించబడినది.గతసంవత్సరంనుండి అడ్మిషన్లు జరగడంలేదు.కానీఅధికారులనిర్లక్ష్యం వల్ల అడ్మిషన్లు నిర్వహించడం లేదు.నిరూపయోగంగా ఉన్న మహిళ ఐటిఐకళాశాలలో అడ్మిషన్లు జరిగేటట్లు అధికారులు చొరవ తీసుకోవాలని మహిళా స్టూడెంట్ లను జాయిన్ చేసుకోవాలని మహిళా విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వాలని మహిళలు అభివృద్ధి చెందడానికి దోహదపడాలని ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యచరణ కమిటీ ఈరోజు ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ గారికి మరియు కలెక్టర్ గారికి కలిసి విన్నవించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు బచ్చు నగేష్ గుప్తా,ఆలు కమలాకర్,బచ్చుప్రమోద్‌గుప్తా,ఎండిసిరాజ్,సలహా దారులు రేసు లక్ష్మారెడ్డి,నాయకులు మందాడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

- ముఖ్యమంత్రి సహకారంతో భద్రాద్రి రామాలయాన్ని అభివృద్ధి చేస్తాము మంత్రి తుమ్మల.
- మాడవీధుల పేరును శ్రీరామ మాడవీధులుగా మార్పు చేయండి భక్తుల విజ్ఞప్తి.





**జనసముద్రం న్యూస్ జూలై 8 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా పూర్వ వైభవంగా తేవడానికి భూ సమస్య ఉండుటవలన దేవస్థానం అభివృద్ధి చేయడానికి జాప్యం జరిగిందని, దేవాలయం మాడవీధుల చుట్టూఉన్న ఇంటి యజమానులు సమ్మతించటంతో కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల చేయడంతో మాడవీధుల విస్తరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార మరియు చేనేత జౌళిశాఖమాత్యులుతుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారంనాడుభద్రాచలంలోనిశ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూ సేకరణ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న మాడ వీధుల ఇంటి యజమానులను ఒప్పించడానికి రెవెన్యూ యంత్రాంగం అహర్నిశలు శ్రమించి ఎంతో కృషి చేసిందని అన్నారు.

అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, దేవస్థానం అభివృద్ధి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా 33 కోట్ల రూపాయలు విడుదల చేశారని, ఇంకా నాలుగు కుటుంబాలు మిగిలిపోయాయని ,వారికి కూడా నిధులు ఇప్పించి మాడవీధుల విస్తరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో చేసి దానికి సంబంధించిన ఫైలును సీఎం దృష్టికి తీసుకొని పోయి, దేవదాయ శాఖ ఆగమ పండితుల ప్రకారము దేవస్థానం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తామని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికిఅక్కడనివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికిసహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కు నష్టం జరగకుండా మాడవీధులలో నివాసం ఉన్న కుటుంబాలకు మంచి జరిగేలా వారికి ఇండ్లు ఇప్పిస్తామని,

జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకోవడానికిఅవకాశం కల్పించాలని మాడవీధుల యజమానులు కోరినట్లు తన దృష్టికి వచ్చిందని, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా తరఫున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధికల్పించడానికితప్పనిసరిగాప్రయత్నిస్తాన ని అన్నారు.

అంతకుముందు భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు వరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో కోటి 15 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు నిర్మాణం చేపట్టే శిలాఫలకాన్ని ఆయన శంకుస్థాపన చేసి, దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను పరిశీలించి మాడవీధుల పక్కన ఉన్న హోటల్లో జిల్లా అధికారులతో కలిసి టీ తాగుతూ కాసేపు సేద తీరారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ జగదీష్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఈ ఈ సత్యనారాయణ, డి ఈ ఇర్ఫాన్, ఏఈ శ్రీరామ్, మిషన్ భగీరథ ఏఈఈ రాజారావు, జి పి ఈవో శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బంజారా సమాజానికి ఉమ్మడి శీతల, తీజ్ ఉత్సవాల పిలుపు

**మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్ జులై 8:**

మహబూబాబాద్ జిల్లా, లో శీతల పండుగను, సెప్టెంబర్ 4న తీజ్ పండుగను యావత్ రాష్ట్రంలోని గోర్‌బంజారాలందరూఒకేరోజుఘనంగాజరుపుకోవా లని గోర్ సిక్వాడి గోర్ సేన పిలుపునిచ్చింది. గోర్ సేన మానుకోట జిల్లా అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జరిగే శీతల తీజ్ ఉత్సవాలకు ప్రభుత్వం అధికారిక గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తమ విజ్ఞప్తినిపట్టించుకోలేదని,కనీసంప్రస్తుతప్రభుత్వమైనా బంజారా ప్రజలకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన కోరారు.

శీతల భవాని పండుగ గోర్ బంజారాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఒక ముఖ్యమైన పర్వం. సాధారణంగా జూన్ నెలలో వచ్చే ఈ పండుగను ఆషాఢ మాసంలో తొలి విత్తనాలు నాటిన తర్వాత జరుపుకుంటారు. తమ పశువుల రక్షణ, పంటల సమృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థించుకునే సమయం ఇది.“పైరుపచ్చగా ఉంటే పల్లె నిండుగా” అన్నట్లుగా, ఈ పండుగ తమ జీవనశైలితో, ప్రకృతితో పెనవేసుకున్న సంబంధాన్ని తెలియజేస్తుంది. ప్రతి సంవత్సరం పెద్ద పూసల మొదటి మంగళవారం నాడు,ప్రపంచవ్యాప్తంగాఉన్నగోర్ బంజారాలందరూ తమ ఆరాధ్య దైవాలైన ఏడుగురు తల్లులు –శీతల యాడి,మేరామా యాడి, కేంకాళీ య్యాడి, మంత్రాల్ యాడి, ద్వలంగల్ యాడి - వంటి దేవతలను ఆరాధిస్తారు. ఈ మొదటి పండుగను యావత్ గోర్ బంజారా సమాజం ఒకే రోజు జరుపుకోవడం వల్ల ఐకమత్యం, సమైక్యత వెల్లివిరుస్తాయని సురేష్ నాయక్ అన్నారు.




ఈ కార్యక్రమంలో బోడ హరిలాల్ నాయక్ (తెలంగాణ రాష్ట్ర కోశాధికారి), రమేష్ నాయక్, నవీన్ నాయక్, రాంజీ నాయక్, బిక్కు నాయక్, సాగర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి :-గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై 08)జనసముద్రం న్యూస్ :**

యాదాద్రి భువనగిరి కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గుర్తింపు లేని అనేక ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని,ప్రైవేట్ ఆస్పత్రులు చేస్తున్న వైద్య వ్యాపారాన్ని జిల్లా అధికారులు అందించకపోవడంతో యదేచ్ఛగా ఇష్టానుసారంగా టెస్టుల పేరుతో,ఆపరేషన్ల పేరుతో విపరీతంగా డబ్బులు వసూలు చేస్తూ పేద మధ్యతరగతిప్రజలఆరోగ్యాలతో ఆటలాడుతున్నారని వారు అన్నారు.ఇప్పటికే జిల్లా కేంద్రంలో గుర్తింపు



లేని ఆసుపత్రులు అనేకం వెలిశాయని వారి పట్ల జిల్లావైద్యాధికారులుచూసిచూడనట్లుగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో సంబంధం లేకుండా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే కొన్ని పేరుమోసిన ఆసుపత్రులు లింగనిర్ధారణ పరీక్షలు చేస్తూ వేల రూపాయలు బాధితుల వద్ద నుండి వసూలు చేస్తూ,పబ్బం గడుపుతున్నారని వారు అన్నారు.కనీసంవైద్యుడిగా గుర్తింపు లేని ఆర్.ఎం.పి జిఎంపి సర్టిఫికెట్ తో ఆస్పత్రులు నెలకొల్పి బయట నుండి డాక్టర్లను పిలిపించుకొని,వైద్య వ్యాపారాన్ని నడుపుతున్నారని వారు అన్నారు.ఇప్పటికే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలోగుర్తింపు లేని ఆసుపత్రుల సమాచారాన్ని సేకరించడం జరిగింది.వీటిపై కనీసం జిల్లా వైద్యాధికారులు దృష్టి లేకుండా వారికి యదేచ్ఛగా స్వేచ్ఛనిస్తూ నిర్వహించుకునేల చూస్తున్నారని వారన్నారు.జిల్లా కేంద్రంలో ఉన్న అనేక ల్యాబ్ లు ప్రభుత్వం నిబంధనలను పక్కకు పెట్టి,వారికి ఇష్టానుసారంగా అవసరం లేకపోయినా టెస్టులు చేస్తూడబ్బులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. వెంటనే జిల్లా అధికారులు,జిల్లా కలెక్టర్ స్పందించి గుర్తింపు లేని ఆసుపత్రులను గుర్తించి,చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్,ఎండి సోహెల్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.08)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో అనారోగ్య కారణంగా ఇటీవల మరణించిన స్వర్గీయ జేరిపోతుల పెంటమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బింగి శ్రీనివాస్,బింగి నరసింహ,తౌర్రి మనోజ్,మైలారం గోపాల్,బింగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల టౌన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**జగిత్యాలజిల్లా, జూన్8 జనసముద్రం న్యూస్**

జగిత్యాల జిల్లా కేంద్రం లోని తెలంగాణ నాల్గవ తరగతి జగిత్యాల టౌన్ నూతన అధ్యక్షులు,కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా ఎండీ.నాజిరోదిన్ నియామకం నూతన అధ్యక్షులు,కార్యవర్గంకు నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు బి.చంద్రయ్య

ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షుడు ఎన్. శ్రీను,ఉపాధ్యక్షులు ఎస్. రాజన్న,ఉపాధ్యక్షులుఎన్. అలివేలు,కార్యదర్శి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత ముఖ్యంగా రైతులు కేజీ వీల్స్ ఏర్పాటు పై జాగ్రత్త వహించాలి: జన్నారం ఎస్సై జి అనుష

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూలై 08**




వర్షాకాలంప్రారంభమవడం తో రహదారులను కాపాడుకోవడం మనందరి బాధ్యత ముఖ్యంగా వ్యవసాయ పనులకు ఉపయోగపడే ట్రాక్టర్స్ కు కేజీ వీల్స్ ను ఉపయోగించడంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జన్నారం ఎస్సై జి అనూష తెలిపారు.

ప్రజా రహదారులపై ( కే జి వీల్స్) ట్రాక్టర్ చక్రాల పై పరిమితి గురించి వాటిని కచ్చితంగా తొడుగులు ఉపయోగించి లేదా టైరు టైర్ సహాయంతో మాత్రమే రోడ్డు మీద వాడవలెను . లేనియెడల కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

కే జి చక్రాల కదలిక వల్ల కలిగే రోడ్డు నష్టం, ప్రజా భద్రతా సమస్యలు మరియు ట్రాఫిక్ నిర్వహణ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోబడింది.

జన్నారం మండలం లోని అందరూ ట్రాక్టర్ డ్రైవర్లకు మరియు వాహన యజమానులు ఈ పరిమితులను ఖచ్చితంగా పాటించాలని. ఉల్లంఘించినవారు మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటారు. రహదారి భద్రత మరియు మౌలిక సదుపాయాల సమగ్రతను కాపాడుకోవడంలో మీ వంతుసహకారం కోరుతున్నాము.అని జన్నారం ఎస్సై జి అనుష తెలిపారు.

# ముస్లిం స్మశాన వాటికలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు



**జనసముద్రం న్యూస్ జైపూర్ జూలై 8:**

జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలోని ముస్లిం స్మశాన వాటికలో రెండు లక్షల 50 వేల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం రోజున ప్రారంభించారు,

చెన్నూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం స్మశాన వాటిక లో ఉన్న సమస్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే నుంచి నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు అన్నారు,

ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, రఫిక్, నవాజ్, ఆరిఫ్, జహీరుద్దీన్, యూసుఫ్, అన్వర్ అలీ పాల్గొన్నారు

# పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దొంగతనం

## స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు హుండీని పగలగొట్టి చోరీ

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**



గుర్తుతెలియని దుండగులు హుండీని పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లిన సంఘటన మండల పరిధిలోని నమత్ పల్లి గ్రామంలో పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు హుండీ పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లారు. కాగా సోమవారం గుడిని తెరిచి చూడగా పనిచేసే సిబ్బంది హుండీ పగలగొట్టి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. కాగా సంఘటన స్థలాన్ని సిఐ చంద్రబాబు, రూరల్ ఎస్సై అనిల్ సందర్శించి వివరాలను సేకరించారు. కాగా ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# అటవీశాఖ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



**జనసముద్రం న్యూస్, జైపూర్ జూలై 8:**

మంచిర్యాల జిల్లాలో అటవీ భూములను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు, సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ (ఐపీఎస్), జిల్లా అటవీ శాఖ అధికారి శివ ఆశిష్ సింగ్ తో కలసి, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఏసీపీలు ప్రకాష్, రవికుమార్, వెంకటేశ్వర్లు, జిల్లాలోని తహసిల్దార్లు, అటవీశాఖ రేంజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆక్రమణకు పాల్పడినవారు ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు



# ఘనంగా దేవేందర్ జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.08)జనసముద్రం న్యూస్ భువనగిరి:**

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటుకల దేవేందర్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్.ఈ కార్యక్రమంలో మజర్,ఎడమ ప్రవీణ్,సాయి,చందు,కృష్ణ,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# హుజురాబాద్ మండల గ్రామాలలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**జనసముద్రం న్యూస్ జూలై 8 హుజురాబాద్**



ఇంటింటికీ మన కౌశిక్ అన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం హుజూరాబాద్మండలంపెద్దపాపయ్యపల్లి,కందుగుల,ధర్మరాజుపల్లి, కనుకులగిద్ద, జూపాక, చెల్పూర్,శాలపల్లి ఇందిరానగర్, రాజపల్లి, రంగాపూర్ , రాంపూర్, సిర్సపల్లి, వెంకట్రావ్ పల్లి, పోతిరెడ్డి పేట, సింగాపూర్ గ్రామాలలో 31 మంది లబ్దిదారులకు రూ.7,88,500 విలువ గల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ప్రతీ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలున్న ప్రతీ నిరుపేదకు అండగా నిలుస్తానని అన్నారు. ఆపద వస్తే అర్ధరాత్రైనా నేనున్నానంటూ అండగా ఉంటానని అన్నారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని, దానిని ప్రతొక్కరు వినియోగించుకోవాలని అన్నారు.

అనారోగ్యంతో బాధపడేవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో మాజీ Sc కార్పొరేషన్ చెర్మెన్ బండ శ్రీనివాస్ మాజి ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి , పి ఏ సి ఎస్ చెర్మెన్ కొండల్ రెడ్డి హుజురాబాద్ బి ఆర్ స్ పార్టీ మండలాధ్యక్షుడు ఐలయ్య మాజి సర్పంచులు, మాజి ఎంపీటీసీ లు బీఆర్ఎస్ సీనియర్ నాయుకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకున్న రంపచోడవరం శాసనసభ్యురాలు. మిరియాల శిరీష దేవి

**జనసముద్రం న్యూస్ జూలై 8 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

నియోజకవర్గ పర్యటనలో భాగంగా రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి సోమవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు దర్శించుకున్నారు.

ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొడాలి శ్రీనివాసన్, వల్లభనేని చందు, అడ్వకేట్ విజ్జిగిరి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు చైర్మన్ తో పాటు కార్యవర్గాన్ని వెంటనే నియమించండి.

**జనసముద్ర న్యూస్ జూలై 8 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**



తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో భాగంగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు చైర్మన్ ను ఇతర కార్యవర్గ సభ్యులను వెంటనే నియమించవలసిందిగా గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారు అధిక సంఖ్యలో ఉన్నారని. పురోహితులు, ఆదాయాలు తక్కువగా వస్తున్న చిన్న దేవాల యాల అర్చకులు, వంట బ్రాహ్మణులు, ప్రైవేట్ స్కూల్స్ లో ఉపాధ్యాయులు,తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఇతర సిబ్బంది కుటుంబ పోషణలో పలు ఇబ్బందులకు గురవుతున్నారని,

ఈవర్గాల సంక్షేమం కోసం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు వెంటనే కార్యవర్గాన్ని ప్రకటించి 100 కోట్ల రూపాయలు సంక్షేమ పరిషత్తు కు నిధులు కేటాయించి పైన తెలిపిన వర్గాల వారికి, ఇతరబ్రాహ్మణ వర్గాల వారికి ఆర్థిక సహాయం అందించవలసినదిగా, ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రి గారికి బ్రాహ్మణ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నట్లు రవికుమార్ శర్మ తెలిపారు.

# ఇరుకుగా మారిన కోనేరుపల్లి - గుంటూరు పల్లెను కలిపే రోడ్డు

- **బురదమయమైన దారి, వాహనాలు వెళ్లలేని పరిస్థితి**
- **వెంటనే అధికారులు స్పందించాలి**
- **దారిని దారిగా మార్చలని కోరుతున్న స్థానిక ప్రజలు**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్)జూలై 8:**

చొప్పదండి పరిధిలో కోనేరుపల్లె గ్రామంలో గల గుంటూరు పల్లె గ్రామంలో కలిపే రోడ్డు గుంటలతో బురదమయమై పంట పొలాలుగా మారిపోయాయి ఇరువైపులా ఉన్న రైతులు రోడ్డును ఆక్రమించి 33 ఫీట్ల గల రోడ్డు ఇరుకుమయమై దారినుండి వచ్చేవారికి, పోయేవారికి ఇబ్బందికరంగా మారినది, దీనికి తోడు ఇప్పుడు కురుస్తున్న వర్షాల వల్ల రోడ్డు బురదమైనవి ఉండడంవల్ల చిన్న పిల్లలు, వాహన దారులు, పెద్దవారు, స్కూల్ కి వెళ్లేవారు చాలా ఇబ్బంది పడుతూ దాటవలసిన పరిస్థితిఉన్నది.ఇకనైనాఅధికారయంత్రాంగంపట్టించుకోని దారినిదారిగామార్చవలసిందిగా స్థానికులు కోరుతున్నారు

# త్యాగానికి నిదర్శనం మొహరం - జిలాని మాలిక్



**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి.జూలై 8**

ముహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సర ప్రారంభమవుతుందని సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె.జిలాని మాలిక్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిలాని మాలిక్ మాట్లాడుతూ. పద్నాలుగు శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్య కోసం , మనవాహక్కుల కోసం జరిగిన చరితాత్మక పోరాటం ముహర్రం పండగని ప్రపంచంలోని ఆయా దేశాలతో పాటు, భారతదేశంలోని రాయలసీమ , తెలంగాణ,కోస్తా ఆంధ్ర తదితర జిల్లాలోని నిజాం నవాబు పాలిత ప్రాంతాల్లో మూహర్రం పండగను ముస్లిమ్ లే కాకా అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా పీర్ల పండుగ కొనసాగుతుందనీ, అలాగే ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొండవీడు , తంగేడు , ఆయాప్రాంతాలతో పాటు పల్నాడు జిల్లా నరసరావుపేట నాయబ్ బజార్ బారిమమ్ పంజాలు , కోటబజార్,గాంధీ చౌక్ తదితర ప్రాంతాల్లో పీర్ల చవిడిల్లో అలాబా అగ్ని గుండాల్లో పిర్లు దుకడం తెలిసిందే పట్టణ ప్రధాన విధుల్లో ఉరిగింపుగా వెళ్లి కార్బలా కుబయలుదేరి వెళతాయనీ,ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకునే పండగల్లో మొహర్రం ఒకటి.పదకొండు రోజుల వరకు జరిపే ఈ పండగ సందర్భంగా మతానికి సంబంధించిన ప్రవచనాలు, ముహమ్మద్ ప్రబోధనలు జరుగుతాయి. మొహర్రం నెల పదకొండవ తేదీన పీర్లను ఊరేగింపుగా తీసుకువెళతారు. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో పెద్ద ఎత్తున హస్సేన్, హుస్సేన్ లకు గుర్తుగా పంజా (ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపం ప్రకటించడం పూర్వంనుండి ఆనవాయితీగా వస్తోందనీ,మహనీయుల త్యాగాలను స్మరించుకుని, శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి, బెల్లం, బొరుగులు, షార్బత్ పంపిణీ చేస్తారని తెలిపారు.

# టిడిపి సంస్థాగతఎన్నికలు ఏకగ్రీవం



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూలై 8**

తెలుగుదేశం పార్టీ సంస్థాగతఎన్నికల లో భాగంగా ఒంటిమిట్ట మండలంలో ఎన్నికలు సోమవారం నిర్వహించారు.

కొండమాచపల్లి గొల్లపల్లి గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాచ గుడిపల్లి, సాలాబాద్, మాధవరం ఇద్దరు పోటీపడారు. పోటీ పడ్డ వీరి సమాచారాన్ని అధిష్టానం దృష్టికి తీసుకుపోతున్నట్లు మండల అబ్జర్వర్ ఈశ్వరప్ప వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అబ్జర్వ్ ఈశ్వరప్ప మండల టిడిపి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు కొండమాచ పల్లె ఆలూరు వెంకటసుబ్బయ్య ఎంపీ కృష్ణమూర్తి శ్రీహరి ఎంవి రమణ ,చంద్ర బాబు నామాల వెంకటయ్య వెంకటసుబ్బయ్య ఆలూరు ప్రసాదు పొడిచెర్ల శ్రీనివాసులు చింతగింజల సుబ్రహ్మణ్యం రోశయ్య ఆంజనేయ రెడ్డి రామసుబ్బారెడ్డి గొల్లపల్లి ఎస్ నరసింహులు లక్ష్మిరెడ్డి ఎల్ ఎస్ యాదవ్ రాచగుడిపల్లి ఎంవీ రమణ సురేష్ రాజు జగన్మోహన్రాజు శ్రీనివాసరాజు రమణ చెన్నయ్య హరి బాబయ్య సాలాబాద్ రామదాసు శివారెడ్డి లక్ష్మిరెడ్డి రాంప్రసాద్ వెంకటసుబ్బారెడ్డి న్యూస్ రత్నం చౌడయ్య టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వీధికుక్కల స్వైర విహారం

## కుక్కల స్వైర విహారం భయాందోళనలో రోగులు చిన్నపిల్లల తల్లులు కనిపించని సిబ్బంది

**జనసముద్రం న్యూస్ జూలై 8 నల్గొండ జిల్లా దేవరకొండ**

నల్గొండ జిల్లా దేవరకొండలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో బాధితులకు చికిత్స అందాలచిన చోట విధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్న దృశ్యం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది రాత్రి వేళలో అత్యవసరంగా వైద్య సేవలు అందించి ఆసుపత్రి దుస్థితి చూసి ప్రజలు ఖంగు తిన్న పరిస్థితి

ఈ చిత్రాల్లో స్పష్టంగా కనబడుతున్నది ఏమిటంటే ఆసుపత్రిలో కుక్కలు స్వచ్ఛగా తిరుగుతున్నాయి దురదృష్టకరంగా ఆ సమయానికి అక్కడ ఎలాంటి ఆస్పత్రి సిబ్బంది గానీ సిబ్బంది భద్రత సిబ్బంది గానీ కనిపించలేదు లోపల వైద్యం తీసుకుని వారి కంటే ముందు ప్రవేశం చేసేది వీధి కుక్కలు అనిపించేవిధంగా నిర్మాణం ఉంది అసలే అత్యవసర పరిస్థితుల్లో వచ్చే పేషెంట్లు తక్షణ సహాయం కోసం ఎదురుచూస్తుంటేఇలాంటివారినిమరింతభయభ్రాంతులకు గురిచేస్తున్నాయి



విధి కుక్కలు కాటేసే ప్రమాదం ఒకవైపు అపరిశుభ్రత వాతావరణం కారణంగా వ్యాధులు వ్యాపించే అవకాశం మరోవైపు ప్రభుత్వ ఆరోగ్య విభాగంపై ఆస్పత్రిసిబ్బందిపై విచారణ చేపట్టాల్సిన అవసరాన్ని ఈ విషయంనొక్కి చెబుతుంది




స్థానికులు మాట్లాడుతూ: ఒకవేళ రాత్రి ఎమర్జెన్సీకి ఎవరైనా రోగి వచ్చిన ఇక్కడ వైద్యులు కనబడటం లేదు గేట్ దగ్గర వార్డ్ బాయ్ అయినా ఉండటం లేదు విధి కుక్కలు ప్రాణాలను విదిపిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు

# లయన్ మిత్రుల ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు -లయన్ క్ల బ్అధ్యక్షులు భీమ్ రెడ్డి రాజిరెడ్డి

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 8:**

లయన్స్క్లబ్సభ్యులవివాహ దినోత్సవ, పుట్టినరోజుల వేడుకల లో భాగంగా సామాజిక కార్యక్రమాలను సహితం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్యక్షులు భీమ్ రెడ్డి రాజిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో జిల్లా క్యాబినెట్ సభ్యులు కోఆర్డినేటర్ అంగర్ రిలీఫ్ లయన్ డాక్టర్ కోహెడ ప్రసాదరావు శ్రీమతి జ్యోతి దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిరుపేద కుటుంబానికి మూడు వేల ఒక వంద రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. తొలుత లయన్ డాక్టర్ కోహెడ ప్రసాదరావు శ్రీమతి జ్యోతి దంపతులను శాలువా కప్పి అభినందించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.

జిల్లా క్యాబినెట్ సభ్యులు, కోఆర్డినేటర్ హంగర్ రిలీఫ్ లయన్ డాక్టర్ కోహెడ ప్రసాదరావు- శ్రీమతి జ్యోతి దంపతులు కోహెడకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రేవోజు రాజు చారి రమాదేవి దంపతులకు ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరి కాగా, నిర్మాణములో ఖర్చు ఎక్కువ కావడం వలన పది బస్తాల సిమెంట్ కొనుగోలుకు సంబంధించి మూడు వేల ఒక వంద రూపాయల చెక్కు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన లయన్ కోహెడ ప్రసాదరావు దంపతులను క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్




ఆఫ్ కోహెడ అధ్యక్షులు భీమ్ రెడ్డి రాజిరెడ్డి, జోనల్ చైర్ పర్సన్ పొన్నాల లక్ష్మణ్, కార్యదర్శి తూటి చంద్రారెడ్డి, కోశాధికారి దాసరి లింగమూర్తి, జిల్లా క్యాబినెట్ సభ్యులు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, సీనియర్ సభ్యులు సింగిరెడ్డి మల్లారెడ్డి, డాక్టర్ బద్దం తిరపతి రెడ్డి, పేర్యాల సుధాకర్ రావు, కందారపు ప్రసాద్, భీమ్ రెడ్డి తిరపతి రెడ్డి, భీమ్ రెడ్డి వీరారెడ్డి, , బండ జగన్, మంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఏఎంసీ చైర్మన్ బ్రహ్మరాజు ప్రమాణ స్వీకారం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 8 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ప్రకాశం పాలెం నుంచి నల్లజర్ల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం నల్లజర్ల స్టార్ గ్రాండ్ లో గోపాలపురం ఏ ఎం సి చైర్మన్ గా ప్రకాష్ రావు పాలెం గ్రామానికి చెందిన యద్దనపూడి బ్రహ్మ రాజు ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు అధ్యక్షతన నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడానికి మార్కెట్ కమిటీలు ఎంతో ఉపయోగకరం అన్నారు రాష్ట్రంలో 329 మార్కెట్లు ఉన్నాయనివాటినిడిజిటల్మాధ్యమంగారూపుదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు

అలాగే గోపాలపురం ఏఎంసి మరింతగా అభివృద్ధి చేసి రైతులను ఆదుకోవాలని నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన బ్రహ్మరాజుకు సూచించారు ముందుగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రకాశలపాలెంనాయకులుసర్పంచులు,కార్యకర్తలతో వెళ్లి నూతనంగా ఎన్నికైన గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు ను ఘనంగా ఆహ్వానించారు

ఈ కార్యక్రమంలో విజయనగ రం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు,రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, గన్ని వీరాంజనేయులు, రూడ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అనపర్తి శాసనసభ్యులు నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి ,బిల్డింగ్ వర్కర్స్చైర్మన్ వలవల బాబ్జి, మరియు నియోజకవర్గ నలుమూలన నుండి వచ్చిన కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హ్యాట్రిక్ సాధించిన"విజయ్ సారధి రెడ్డి"(విజ్జన్న).. జిల్లాకార్యదర్శిగామూడవసారిఏకగ్రీవ ఎన్నిక.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జులై 8**

మహబూబాబాద్ టౌన్ భారత కమ్యూనిస్టుపార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా మూడవ సారి ఏకగ్రీవంగా ఏకగ్రీవంగా ఎన్నికై బి.విజయ సారధి రెడ్డి (విజ్జన్న)హ్యాట్రిక్ సాధించారు.మానుకోట పట్టణానికి చెందిన బి విజయ సారధి 1988 లో సిపిఐ లో చేరి నాటి నుంచి నేటి వరకు విద్యార్థి సంఘం నేతగా అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నో విద్యార్థి ఉద్యమాలలో పాల్గొనడం జరిగింది.

ఈ ప్రాంతంలో విద్యార్థుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించడం జరిగింది అనంతరం పార్టీ నాయకునిగా ఈ ప్రాంతంలో సిపిఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శిగా ఎన్నికై అనేక భూ పోరాటాలు నిర్వహించి వేలాదిమంది పేద ప్రజలకు ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఇంటి స్థలాలు పంచడంలో కీలకపాత్ర పోషించారు.

అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసే రైతాంగ ఉద్యమాలు నిర్వహించిరైతులకోసం గళం విప్పడం జరిగింది.

ఈప్రాంతంలో ఎంతోమంది పార్టీకి నష్టం చేయాలని చూస్తే మొక్కవోని దీక్షతో పార్టీ కోసం కష్టపడి పని చేయడం జరిగింది అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ సహాయ కార్యదర్శిగా ఎన్నికై ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నిర్మాణానికి ఎంతో కృషి చేయడం జరిగింది.

ఈ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలుమిలిటెంట్కార్యక్రమాలునిర్వహించడంల ోఎన్నో భూ పోరాట కేసులు, ఉద్యమ కేసులు తెలంగాణ పోరాట కేసులునమోదుకగావాటికి భయపడకుండా పోరాటాలు నిర్వహించడం రైతుల కోసం ఉద్యమించి, ముఖ్యంగాపోడు రైతుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిమహబూ బాబాద్ జిల్లాలో పోడు రైతుల హక్కు పత్రాల కోసం చలో కలెక్టరేట్ చలో ఆర్డీఓ ఆఫీస్ అనేక ఆందోళనలు నిర్వహించి కేసులపాలై జైలు జీవితం గడపడం, జైలు జీవితం అనంతరం కొత్త జిల్లాలు ఏర్పడ్డ నేపథ్యంలోమహబూ బాబాద్ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగాఎన్నికై నాటినుండి నేటి వరకు జిల్లా సమగ్రఅభివృద్ధికై అనేక పోరాటాలు నిర్వహించడం, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని అనేకచారిత్రాత్మకఉద్యమాలలో పాల్గొనడంజరిగింది, ఈ ప్రాంతంలో రైతుల కోసం ప్రజల కోసం ఉద్యోగు లస్తుల కోసం విద్యార్థుల కోసం అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగింది భారత

కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికై పని చేస్తూ ముందుకు పోవడం ఈ ప్రాంతంలో దొరలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర విజయసారధిది అనేక మండల ప్రాంతాలలో పార్టీ లేని చోట పార్టీని నిర్మాణం చేసి మండల కేంద్రాల పార్టీకి అండదండలుగా ఉండి ముందుకు నడిపిస్తున్నారు.

ఈ నేపథ్యంలో రెండవ,సారి మహబూ బాబాద్




జిల్లాలో జరిగిన రెండవ మహాసభలలో కూడా జిల్లా కార్యదర్శిగా ఎన్నికవ్వడం జరిగింది. అదేవిధంగా ఇటీవలకొరివిలో జరిగిన మూడవ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా నిర్మాణబాద్యుడు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావుహాజరుకాగామూడవ సారిఏకగ్రీవంగా ఈ సభలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బి. విజయ సారధి మాట్లాడుతూ జిల్లా ప్రాంతంలో జిల్లా సమగ్ర అభివృద్ధికై ఉద్యమాలు చేస్తామన్నారు రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను

గెలిపించుకోవడంలో శక్తివంతన లేకుండా కృషి చేస్తానని ఎప్పటికప్పుడు పార్టీ శ్రేణులకు వెన్నంటి ఉండి ముందుకు పోతానని విజయసారధిరెడ్డిఈ సందర్భంగా వెల్లడించారు.

ఈ ఎన్నిక పట్ల వివిధ పార్టీలకుచెందిన జిల్లా నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ దాత

**జనసముద్రం న్యూస్ జూలై 8**

**ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు దేవినేని విష్ణు కుమార్ 1,00,000/-రూపాయలు శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళముగా సోమవారం నాడు శ్రీ స్వామివారి దేవస్థానం సూపర్నెంట్ హయగ్రీవ కి అందజేశారు అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లపై ప్రత్యేక పూజలు జరిపారు తీర్థ ప్రసాదాలు తో పాటు ఆశీర్వచనం అందించారు



# ఓబులేశుని స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

## మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,జూలై 08:**

రాష్ట్ర ప్రజలపై ఓబులేశుని స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి ఆ దేవున్ని కోరుకున్నారు.

పుట్టపర్తి మండలం జగరాజు పల్లి వద్ద తొలి ఏకాదశి సోమవారం సందర్భంగా ఓబులేసుని ఆలయాన్ని మాజీమంత్రిడాక్టర్పల్లెరఘునాథ్రెడ్డిసందర్శించారు. మాజీ మంత్రికి ఆలయ పూజారులు,ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఓబులేసుని స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని



దేవుని కోరుకున్నట్లు తెలిపారు.

అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వామి ఆశీస్సులుఎల్లప్పుడూఉండాలనిఆయనకోరుకున్నారు.



ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున తగిన సహాయ సహకారాలు అందిస్తానని మాజీ మంత్రి హామీ ఇచ్చారు.

# కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి



**పుల్లల చెరువు,జులై 8 జనసముద్రం న్యూస్.**

కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ డిమాండ్ చేశారు. మండలకేంద్రమైన పుల్లల చెరువులో సిఐటియు మండలకమిటీ సమావేశం సిపిఎం మండల కార్యదర్శి బొజ్జల.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా డికేఎం రఫీ మాట్లాడుతూ బాలకార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దుచేయాలని,కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,అసంఘటిత కార్మికులకు సమర్ధనీయ చట్టం చేయాలని,రైతు వ్యతిరేక నల్లచట్టాలను వెంటనే రద్దు చేయాలని,ఉపాధిహామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను రద్దుచేసిందని ఆయన ఆరోపించారు.

కార్మిక వ్యతిరేక కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కనీస వేతన చట్టాన్ని,సమ్మె చేసే హక్కును హరించే విధంగా,కార్మికులను యజమానులకు బానిసలుగా తయారుచేసే చర్యలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ స్కిముల్లో పనిచేసే వర్కర్లందరిని రెగ్యులర్ చేయాలని,కార్మికులుగా గుర్తించి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమపథకాన్నిటిని కార్మికులకు వర్తింపజేయాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ రంగసంస్థలు బీఎస్ ఎన్ ఎల్, ,ఇన్సూరెన్స్,పోస్టల్,రైల్వే, స్టీల్ ప్లాంట్ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి,కార్మికులకు ఉపాధి దూరంచేసేచర్యలనుమోడీప్రభుత్వంమాణికోవాలన్నారు.పంట లకు గిట్టుబాటు ధర కల్పించాలని,

కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికుల చేత వెట్టి చాకిరీ మానుకోవాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు.

ఉపాధిహామీ పనిని పట్టణ ప్రాంతాలకు కూడా అమలుచేయాలని,,ఉపాధిహామీపనిరోజులుపెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొజ్జా. వెంకటేశ్వర్లు,ఆశా కార్యకర్తలు మల్లీశ్వరి, ప్రియాంక,స్వర్ణలత పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశ వ్యాప్తసమ్మెను జయప్రదం చేయండి






- నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి
- వినాశకరమైన ప్రైవేటీకరణ విధానాల్ని విడనాడాలి
- కనీస వేతనాలు అమలు చేయాలి ,10 గంటల పని విధానాన్ని తగ్గించాలి
- ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు

**జనసముద్రంన్యూస్, జూలై 8:**

పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని ఎన్జీవో కాలనీలో గల ఆయిల్ మిల్లు, రైస్ మిల్లు, దాల్ మిల్లు వద్ద జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత సమ్మెను విజయవంతం చేయాలని అందరికీ కరపత్రాలు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడు తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ సంపదను ఆదానీ,అంబానీలకి తాకట్టు పెడుతూ అప్పనంగా దేశ సంపదని అప్పజెప్పటాన్ని కార్మిక సంఘాలుగా ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని, రద్దు చేయాలని, పెరిగినటువంటి ధరలను తగ్గించాలని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో కార్మికులందరూపాల్గొనాలనిఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్యనిర్వహణ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, పార్టీ కార్యదర్శి సత్యనారాయణ, రాజు, రోడ్డ అంజిరెడ్డి,సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, ఏఐటీయూసీ నాయకులుసి హెచ్నాగేశ్వరావు,తోటనరసింహారావు, కొవ్వూరి బాబు ,సూర్యనారాయణ, అరుణ్ బాబు, జోజి శ్రీను,గోవిందు, ఆదినారాయణ, వస్తాను యాకోబు, చంద్రబాబు, గిరి, వెంకటేశ్వర్లు, పూర్ణ, నాగేశ్వరరావు, అబ్రహాం,మణికంఠ, శీను, అంజి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

## ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్,జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్

**కదిరి, జనసముద్రం న్యూస్, జూలై 08:-**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవం మరియు జాతి పితామహుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కదిరి ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఘనంగా నిర్వహించారు.

ఈ జన్మదిన వేడుకలకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మరియు జిల్లా అధ్యక్షులునాగేంద్రనాథ్పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మరియు మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ మాట్లాడుతూ -మాదిగ హక్కుల కోసం అహర్నిశలు పోరాడుతున్న మహనీయుడు మందకృష్ణ మాదిగ మన అందరికీ మార్గదర్శి.మందకృష్ణమాదిగపుట్టుక ఈ సమాజానికి ఒక వరం.అయన పుట్టుకతో ఈ సమాజానికి సాధించిన విజయాలు అనేకము అందులో ముఖ్యమైనవి కోటి మంది మాదిగల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది.30 లక్షల మంది వితంతువుల కన్నీళ్లు తుడిచింది,60 లక్షల మంది ముసలి వాళ్లకు



భరోసానిచ్చింది.చిల్లులు పడ్డ పసిపిల్లల గుండెలకు ప్రాణం పోసింది పేదవాడి జీవనానికి ఆరోగ్య శ్రీ పథకాన్ని సాధించి పెట్టింది,ఇలా చెప్పుకుంటూ పోతే మందకృష్ణ సాధించిన విజయాలు ఎన్నో ,ఎన్నెన్నో ఈ సమాజానికి ఇన్ని విజయాలు సాధించిన దండోరా దళపతి కి జన్మదిన శుభాకాంక్షలు అని తెలిపారు.ఆయన సేవలను స్మరించుకుంటూ అందరూ ముందడుగు వేయాలి.

ఉద్యోగుల సమైక్యం సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తుంది" అని చెప్పారు.



ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు ఆనంద్, కదిరి డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,చిన్నప్పయ్య, ఎమ్మార్పీఎస్నాయకులుపలకఆంజనేయులు, ప్రభాకర్, పుల్లన్న,తిరుపాల్,వేమనారాయణ,బురుజు ఆంజనేయులు,పకిరప్ప,బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు చింతా నాగరాజు,ఎస్టీ ఉద్యోగుల సంఘంనాయకులు శ్రీనివాసులు,నాగరాజు నాయక్, రవి నాయక్,అనిల్ నాయక్,ఏమ్ ఎస్ ఎఫ్ "నాయకులు రాజు,శీనా,అనుదీప్ గౌతమ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బవరం రెడ్డి శేఖర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన

## రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 8**

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండలం వండాడి దగ్గర ఆదివారం రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెంది ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రెడ్డి శేఖర్ రెడ్డి భౌతికకాయానికి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.




# ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన తాసిల్దార్ కిరణ్ కుమార్

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి. జూలై 8.**

మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల తాసిల్దార్ ఆఫీస్ నందు సోమవారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికనందుఎమ్మార్వోకిరణ్కుమార్ పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు త్వరగా వారి సమస్యల్లోపరిష్కారమయ్యేవిధంగాచర్యలుతీసుకోవాల్సిందిగా సిబ్బందికి తెలిపారు.




# భవన కార్మికుడు అనుమానస్పద మృతి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 8:**

కురబలకోట మండలంలో సోమవారం భవన కార్మికుడు అనుమానస్పదస్థితిలో మృతి చెందాడని ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. కనసానపల్లిగ్రామం సిద్ధారెడ్డిగారి పల్లెకు చెందిన శివశంకర్ ఇంటివద్ద అనుమాన స్పదస్థితిలో చనిపోయి ఉండడాన్ని గుర్తించి స్థానికులు సమాచారం అందించారన్నారు. వెంటనే ఏఎస్ఐ మధుతో వెళ్లి మృతదేహం పరిశీలించి, పంచనామ అనంతరం పోస్టు మార్టం కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించామని తెలిపారు.

# విద్యార్థులకు స్కూల్ కిట్ లను అందజేసిన స్కూల్ యాజమాన్యం, కూటమి నాయకులు





**జనసముద్రంన్యూస్, జూలై 8**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి విద్యార్థులకు ఇచ్చే స్కూల్ కిట్ ని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాల మేరకు మాచర్ల ఊ 25 వార్డు లోని డి.పి.ఈ.ఎఫ్ (D.P.E.P) స్కూల్ లో 1 వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉన్న పిల్లలకు 25వ వార్డు టీడీపీ ఇంచార్జ్ - దొడ్డా చందు, 24 వ వార్డు ఇంచార్జ్ కోమటి వీరు, స్కూల్ ప్రిన్సిపాల్ బాలు నాయక్, ఖబీర్ మాస్టర్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొని స్కూల్ కిట్ ని అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా దొడ్డా. చందు మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే స్కూల్ కిట్ కి సర్వేపల్లి రాధాకృష్ణన్ లాంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టడం చాలా సంతోషకరం, అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి మరియు మాచర్లనియోజకవర్గంశాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం..

- అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయం.
- పిజిఆర్ఎస్ లో 198 అర్జీల రాక..
- జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 8.**

సోమవారం నాడు (07.07.2025) జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 198 అర్జీలు అందాయని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు.

ఫిర్యాదుదారులతోముఖాముఖీగామాట్లాడి ఫిర్యాదుదారుల




సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సమస్యలుతమపరిధిలోనివికానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు.

కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ.ఎస్. ఆర్టీసీ పి టీ డీ పదోన్నతులలో దివ్యాంగుల కు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి



**ఉమ్మడి కడప జిల్లా, జనసముద్రం న్యూస్, జులై 08**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ప్రమోషన్లను మొదటగా దివ్యాంగ కోటాలో రిక్రూట్ అయిన దివ్యాంగ ఉద్యోగులకు ప్రథమ స్థానం కల్పిస్తూ వారి కోరిన ప్రదేశాలలో పదోన్నతి ఇస్తూ దివ్యాంగ ఉద్యోగులకు కౌన్సిలింగ్ నందు ప్రథమ స్థానం కల్పించాలని , దివ్యాంగ కోటాలో రిక్రూట్ అయిన వారికి పదోన్నతుల సీనియారిటీ జాబితాలో ప్రథమ స్థానం లో చూపించాలని వారు కోరిన ప్రదేశంలో వారికి పదోన్నతి ద్వారా ప్రమోషన్ ద్వారా వారు కోరిన స్థానాన్ని భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ దివ్యాంగ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరి. మహేశ్వరరావు ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా పత్రికారంగానికి తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి వారికి ప్రత్యేక ఫ్యాక్స్ ద్వారా ప్రత్యేక లెటర్ ప్యాడ్ ద్వారా ప్రత్యేక పత్రాన్ని పంపిస్తున్నట్లు అలాగే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ వైస్ చైర్మన్ ద్వారకా తిరుమల రావు గారికి ప్రత్యేక ఫ్యాక్స్ రూపంలోనూ ప్రత్యేక స్పీడ్ పోస్ట్ రూపంలోనూ ప్రత్యేక స్పీడ్ పోస్ట్ రూపంలోనూ పత్రాన్ని పంపిస్తున్నట్లు అలాగే ఉమ్మడి కడప జిల్లా కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారికి అలాగే ఉమ్మడి కడప జిల్లా /డీ.పీ.టీ.వో/ ఉమ్మడి కడప జిల్లా ప్రజా రవాణా అధికారి వారికి ప్రత్యేక పత్రాలను పంపిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ దివ్యాంగ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరి. మహేశ్వరరావు పత్రికా రంగానికి ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram